

# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

## ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శుక్రవారం | 5 | డిసెంబర్ | 2025 | పేజీలు : 19




# సారొస్తున్నారు



నేడు నర్సంపేటకు రానున్న సీఎం రేవంత్ రెడ్డి

ముఖ్యమంత్రి పర్యటన బందోబస్తు ఏర్పాట్ల ను పరిశీలించిన సిపి

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్ , డిసెంబర్ 4, మేజర్ న్యూస్: కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత సీఎం రేవంత్ రెడ్డి తొలిసారిగా ఈ నెల 5 ( నేడు ) నర్సంపేట పర్యటనకు రానున్నారు. ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆహ్వానం మేరకు మిగతా 2లో..




# నాడి పట్టుడెట్ల




ఓటర్ల ను చేరువయ్యేందుకు అభ్యర్థుల ప్రయత్నాలు

కుల సంఘాలకు గాలం

యూత్ పై నజర్

సోషల్ మీడియా వేదికగా జోరుగా ప్రచారం

వలస ఓటర్ల కు అభ్యర్థుల గాలం

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, డిసెంబర్ 4, మేజర్ న్యూస్: పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఓటర్లకు చేరవయ్యేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు. ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా అభ్యర్థులు అన్ని అస్త్రాలు

మిగతా 2లో..

## మేడారంలో గోవిందరాజుల గద్దె స్థాన చలనం



2 లో

## పస్రా గ్రామ సర్పంచ్ అభ్యర్థి భూక్య సుమలతని
# భారీ మెజారిటీతో గెలిపించాలి



పస్రా గ్రామంలో ఉన్న ప్రతి ఒక్క సమస్య తెలుసు

ఇంకా ఎనబైకి పైగా సీసీ రోడ్లు ఎలక్షన్ కోడ్ వల్ల ఆగిపోయాయి

ఇప్పటికే నాలుగు కోట్ల రూపాయలతో సీసీ రోడ్లు మంజూరు

పస్రా గ్రామపంచాయితీకి ఇంకో నాలుగు కోట్లు అయిన ఇస్తా: పంచాయతీ పోరులో మంత్రి సీతక్క

2 లో

## నేటి దినపత్రిక సూర్య కథనానికి స్పందన

ఏజెన్సీ ప్రాంత ప్రజలకు 24గంటల వైద్య సేవలు

సిబ్బంది, డాక్టర్లు 24గంటలు అందుబాటులో ఉండేలా చర్యలు

ఆకస్మికంగా పీహెచ్సీ తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి గోపాల్ రావు



2 లో

# కాళేశ్వర క్షేత్రంలో ఘనంగా శ్రీ దత్త జయంతి



కాళేశ్వరం డిసెంబర్ 4 మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలోని శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానము అనుబంధ ఆలయమైన శ్రీ దత్తాత్రేయ స్వామి ఆలయంలో దత్త జయంతిని పురస్కరించుకొని ఆలయ ఉప ప్రధాన అర్చకులు పనకంటి ఫణీంద్ర శర్మ ఆధ్వర్యంలో గురువారం ఉదయం 10.00 గంటలకు శ్రీ దత్తాత్రేయ స్వామి వారికి ప్రత్యేక అభిషేకము, అలంకరణ, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి అర్చక స్వాములు తీర్థ ప్రసాదాలు వితరణ చేయడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్ మహేష్ , గ్రామస్తులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నాడి పట్టుడెట్లు

మొదటి పేజీ తరువాయి..

సంధిస్తున్నారు. వార్డులన్ని జల్లెడ పడుతున్నారు. కనిపించిన వారినల్లా ఆత్మీయంగా పలకరిస్తున్నారు. ఏకంగా వరుసలు కలిపేస్తూ ఓట్ల గాలం వేస్తున్నారు. ఖచ్చితంగా తమకు పడే ఓట్లు ఎన్ని మిగితా వారు ఎవరు చెబితే వింటారు అన్న దానిపై వాకబు చేస్తున్నారు. ఏ ఒక్క ఓట్ల ను వదలకూడదని ఓటర్ల జాబితా ముందేసుకుని మరి ఎక్కడ ఉన్నారో వేతికేస్తున్నారు. చిరునామా , ఫోన్ నంబర్ తెలుసుకునే పనిలో పడ్డారు. అయితే ఇప్పటికే మొదటి విడత ప్రచారం ప్రారంభం కాగా రెండవ విడత నామినేషన్ పర్వం ముగిసి పోగా మూడ విడత చివరి రోజుకు చేరుకుంది. తమ అనుచరులతో, కుటుంబ సభ్యులతో కలిసి ఇంటింట ప్రచారానికి శ్రీకారం చుట్టారు. వాట్సాప్ గ్రూప్ లు ఏర్పాటు చేసుకొని సోషల్ మీడియా వేదికగా ప్రచార జోరు పెంచారు. గ్రామాల్లో నలుగురిని ప్రభావితం చేసే కార్యకర్తలను మ ద్యంతో దావత్ షురూ చేశారు. తమ గెలుపు కోసం ఏ చిన్న అవకాశాన్ని వదులు కోవడం లేదు. పోటీకి సిద్దమైన అభ్యర్థులు కుల సంఘాల ఆధారంగా మచ్చిక చేసుకునేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టారు. కులంలో ఉన్న ఓట్ల ఆధారంగా యాటలను కోయించి ఇంటింటికి మటన్ పోగులు పంపించేలా ప్లాన్ చేస్తున్నారు. ఒకరిని చూసి మరొకరు మద్యం, మాసం పంచేలాకార్యాచరణ రూపొందిస్తున్నారు. అభ్యర్థులు ఖర్చుకు భయపడకుండా వర్గాల వారీగా ఓటర్ల ను ఆకట్టు కునేందుకు వెనకాడడం లేదు.

## వలస ఓటర్లకు గాలం...

అభ్యర్థులు వలస ఓటర్ల కు గాలం వేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాలను వదలి ఉద్యోగాలు, ఉపాధి నిమిత్తం ఇతర ప్రాంతాల్లో ఉంటున్న వారికి ఫోన్లు చేసి వరుసలు కలిపేసి మాటలతో మస్కా కొడుతున్నారు. ఇతర ప్రాంతాల్లో ఉన్న ఓటర్ల ను వరుస బెట్టి ఫోన్లు కొడుతున్నారు. ప్రసన్నం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. నిత్యం ఇదో పనిగా పెట్టుకున్నారు. కొందరైతే మరో అడుగు ముందుకేసి నేరుగా వాళ్ల ఉన్న చోటికే వెళ్లి కలిసి ఖచ్చితంగా గ్రామానికి వచ్చి ఓటు వేయాలని కోరుతూ రవాణా ఖర్చుల కోసమంటూ చేతిలో ఎంతో కొంత పెట్టి వస్తున్నారు. రాష్ట్రాన్ని దాటి వెళ్లిన వారికి అన్ లైన్ చెల్లింపులు సైతం చేస్తున్నారనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. ఇంత కాలం తాము ఎక్కడ ఉన్నామో ఏమైపోయామో కూడా పట్టించుకొని వారు ఒక్క సారిగా ఫోన్లు చేసి ఆప్యాయంగా పలుకరిస్తుండడంతో ఆశ్చర్య పోవడం ఓటర్ల వంతు అవుతుంది.



# సారొస్తున్నారు

మొదటి పేజీ తరువాయి..

సీఎం రేవంత్ రెడ్డి పర్యటనలో పాల్గొని దాదాపు వేయి కోట్ల అభివృద్ధి పనులకు శంకు స్థాపన చేయనున్నట్లు కాంగ్రెస్ పార్టీ నేతలు తెలిపారు. 150 కోట్ల తో మెడికల్ కాలేజి భవనం , 200 కోట్ల తో ఇంటిగ్రేటెడ్ స్కూల్ , 45 కోట్ల తో నర్సింగ్ కాలేజి, 20 కోట్ల తో సైడ్ డ్రైనేజిలకు సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నారు.

### బందోబస్తు ఏర్పాట్ల ను పరిశీలించిన సిపి...

నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా గురువారం వరంగల్ పోలీస్ కమిషనజర్ సన్ ప్రీత్ సింగ్ పోలీస్, రెవెన్యూ అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి పర్యటించే ప్రదేశాలను సందర్శించి పోలీస్ బందోబస్తు ఏర్పాట్ల పై క్షేత్ర స్థాయిలో సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా సభా స్థలవేదిక, హెలిప్యాడ్ , పార్కింగ్ ప్రదేశాలను పరిశీలించి భద్రత కై తీసుకోవాల్సిన చర్యల పై సిపి అధికారులకు పలు సూచనలు చేశారు.



# మేడారంలో గోవిందరాజుల గద్దె స్థాన చలనం



తాడ్వాయి డిసెంబర్ 4మేజర్ న్యూస్ సూర్య : మేడారం సమ్మక్క సారలమ్మ గద్దెల ఆవరణలో మాస్టర్ ప్లాన్ లో భాగంగా గురువారం గోవిందరాజుల గద్దెలను పూజారుల ఆధ్వర్యంలో స్థాన చలనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ప్రస్తుతం జరగబోయే మేడారం మహా జాతరను పురస్కరించుకొని భక్తుల సౌకర్యార్థం మాస్టర్ ప్లాన్ లో భాగంగా అమ్మవార్ల గద్దెలను భక్తులు సులభంగా సందర్శించుకుని మొక్కులు చెల్లించుకునే విధంగా సమ్మక్క, సారలమ్మ ,పగిడిద్దరాజు, గోవిందరాజుల, గద్దెలను వరుస క్రమంలో నిర్మాణలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా సమ్మక్క సారలమ్మ గద్దెలు యధా స్థానంలో ఉండగా గోవిందరాజులు,పగిడిద్దరాజుల గద్దెలుమార్పులు చేశారు.గత నెలలో పగిడిద్దరాజు గద్దెను స్థాలన కార్యక్రమం నిర్వహించారు.ప్రస్తుతం గోవిందరాజుల గద్దె ను ఆ పూజారులు కొండాయి నుంచి ఆదివాసి సంస్క ృతి సంప్రదాయాలతో డోలు, వాయిద్యాలు, నడుమ ఆ గద్దెపై ప్రత్యేక పూజలు నిర్వహించి స్థాన చలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రస్తుతము గోవిందరాజుల గద్దె నిర్మాణంలో ఉన్నందున ఈనెల 24న పూర్తి స్థాయిలో భక్తులు ఆ గద్దె పై మొక్కులు చెల్లించే విధంగా ఏర్పాట్లు చేయనున్నారు. ప్రస్తుతము మహా జాతరకు భక్తుల పరంపర కొనసాగుతోంది. దీంతో ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు.ఈ గోవిందరాజుల గద్దె స్థాన చలన కార్యక్రమంలో పూజారసంఘం అధ్యక్షుడు సిద్ధబోయిన జగ్గారావు,కార్యదర్శి చందా గోపాలరావు, ఉపాధ్యక్షుడు కాక సారయ్య,పూజారులు కాక వెంకటేశ్వర్లు, కాక భుజంగరావు, కొక్కెర కృష్ణయ్య,దబ్బగట్ల గోవర్ధన్,చందవెంకన్న,చంద రఘుపతిరావు,సిద్ధబోయిన జనార్ధన్, మహేష్, భోజరావు, ధనుంజయ ,బయ్యక్కపెట, మేడారం, కోండాయి, పూనుగోండ్ల కామారం గ్రామాల పూజారులు దేవాదాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పస్రా గ్రామ సర్పంచ్ అభ్యర్థి భూక్య సుమలతని భారీ మెజారిటీతో గెలిపించాలి

గోవిందరావుపేట, డిసెంబర్ 4 (మేజర్ న్యూస్ సూర్య): పస్రా గ్రామ పంచాయతీ అభివృద్ధికి తాను చిత్తశుద్ధితో కట్టుబడి ఉన్నానని, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని భూక్య సుమలతను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మంత్రి సీతక్క పసరా పంచాయతీ ప్రజలను కోరారు. మండలంలోని పసర గ్రామంలో జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ ఆధ్వర్యంలో పసర ముఖ్య నాయకుల సమక్షంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతల సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖా మంత్రి సీతక్క విచ్చేసి బి.ఆర్.ఎస్.పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న బూర సురేందర్ గౌడ్ తన అనుచర గణానికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ పస్రా గ్రామం అంటే తనకు ఎంతో అభిమానం అని, కుల, మత, ప్రాంత బేధాలు లేకుండా అందరినీ సమంగా చూస్తుందని భూక్య సుమలతకి కాంగ్రెస్ పార్టీ బలపరుస్తూ సర్పంచి అభ్యర్థిగా ఎంచుకోవడం జరిగింది అని, అలాగే పసర గ్రామ పంచాయతీకి ఇప్పటికే నాలుగు కోట్లతో సీసీ రోడ్లు మంజూరు చేశాం అని, ఇంకా ఎనబై రోడ్లు ఎన్నికల కోడ్ వల్ల ఆగిందని, లేకపోతే ఇప్పటికే పసర గ్రామంలో ప్రతి వీధి సీసీ రోడ్డుతో కళకళలాడేదని, కావున పసర కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి భూక్య సుమలతని ప్రజలందరూ ఆదరించి,





ఆశీర్వదించి, భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. పస్రా గ్రామం అంటే చౌరస్తా అంటే నాలుగు మండలాల కూడలి అన్నట్లు అందుకే పస్రా గ్రామం మీద ఇంకొద్దిగా దృష్టి పెడుతున్నానని, ఇంకా నాలుగు కోట్లు అయిన ఇచ్చి పసర గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని, ఇప్పటికే ఇందిరమ్మ ఇండ్లు ములుగు నియోజకవర్గానికి 5000 తీసుకువచ్చానని, ఇంకా తీసుకువచ్చి ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్లు కట్టించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఇప్పటికే రెండు సార్లు సర్పంచ్ పదవి కోసం ఎన్నికల్లో నిలబడి ఓటమి చవి చూసి నష్టపోయింది అని, అయిన కూడా ప్రజలకు సేవ చేయాలనే ధృడ సంకల్పంతో మూడవ సారి బరిలో నిలిచింది అని, కాబట్టి ప్రజలందరూ ఒకసారి ఆలోచించి అభివృద్ధి చేసే కాంగ్రెస్ పార్టీ వైపు నిలబడి కాంగ్రెస్ పార్టీ సర్పంచి అభ్యర్థి భూక్య సుమలత బంతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రతి ఒక్కరిని వేడుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ, సహకార సంఘ అధ్యక్షులు పన్నాల ఎల్లారెడ్డి, కార్మిక శాఖ జిల్లా అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, దళిత కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు దాసరి సుధాకర్, గ్రామ అధ్యక్షులు బద్దం లింగారెడ్డితో పాటుగా గోవిందరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు అభిమానులు అందరూ పాల్గొన్నారు.

## నేటి దినపత్రిక సూర్య కథనానికి స్పందన

# ఏజెన్సీ ప్రాంత ప్రజలకు 24గంటల వైద్య సేవలు

**సిబ్బంది, డాక్టర్లు 24గంటలు అందుబాటులో ఉండేలా చర్యలు**

**ఆకస్మికంగా పీహెచ్సీ తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి గోపాల్ రావు**



కన్నాయిగూడెం, డిసెంబర్ 04(మేజర్ న్యూస్ సూర్య): ఏజెన్సీ ప్రాంతం అయినటువంటి కన్నాయిగూడెం మండలంలో ప్రజలకి 24గంటల వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్యాధికారి గోపాల్ రావు అన్నారు. గతంలో పాము కాటుతో బాలుడు మృతి చెందిన నేపథ్యంలో వైద్య సిబ్బంది, డాక్టర్ నిర్లక్ష్యం ఉండటంతో బదిలీ వేటు చేసినా తరువాత కూడా కన్నాయిగూడెం మండలంలో సిబ్బంది అందుబాటులో ఉండటం లేరని బుధవారం రోజున నేటి దినపత్రిక సూర్యలో వచ్చిన కథనంతో స్పందించిన జిల్లా కలెక్టర్ దివాకర టీ. ఎస్. ఆదేశాల మేరకు ఆసుపత్రిని సందర్శించడం జరిగిందని తెలిపారు.ఆసుపత్రి ఆవరణలో ఉన్న పిచ్చి మొక్కలను చూసి సిబ్బంది పై ఆగ్రహం వ్యక్తం చేశారు. వచ్చే వారం రోజుల్లో మళ్ళీ వస్తానని వచ్చేసరికి ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఉన్న మందుల నిల్వ కేంద్రాన్ని తనిఖీ చేసి అత్యవసర మందుల గడువు తేదీలని పరిశీలన చేసి పలు సూచనలు చేశారు. ఇన్ పేషెంట్స్, అవుట్ పేషెంట్స్ రికార్డు లను తనిఖీ చేశారు. చికిత్స పొందుతున్న పేషెంట్స్ తో స్వయం గా మాట్లాడి వైద్య సేవలు ఎలా అందుతున్నాయో అడిగి తెలుసుకోవడం జరిగింది. రోగ నిర్ధారణ కేంద్రాన్ని తనిఖీ చేసి రికార్డులను పరిశీలించి ఎన్ని రకాల పరీక్షలు చేస్తున్నారు అని ల్యాబ్ టెక్నీషియన్ వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఏజెన్సీ ప్రాంతం కావడం, సౌకర్యాలు లేని కారణంగా వైద్య సిబ్బంది విధులకు ఆసక్తి చూపడం లేరని ఇట్టి విషయం జిల్లా కలెక్టర్ కు వివరించడం జరిగిందని త్వరలోనే పూర్తి స్థాయిలో సిబ్బంది నియమించడం జరిగిందని తెలపడం జరిగింది.అనంతరం వైద్య సిబ్బంది తో సమావేశం ఏర్పాటు చేసి విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని, విధి నిర్వహణలు సక్రమంగా చేయాలని, సమయపాలన పాటించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.







# గ్రామ పంచాయతీ ఎన్నికలను సజావుగా నిర్వహించాలి

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

రఘునాథ పల్లి, డిసెంబర్ 4 ,మేజర్ న్యూస్ సూర్య: ఈ నెల 11 న జరిగే మొదటి విడత ఎన్నికల సందర్భంగా ఆయా మండలాల్లో చేస్తున్న ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ క్షేత్ర స్థాయిలో గురువారం పరిశీలించారు రఘునాథ్ పల్లి మండల తహసీల్దార్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలట్ ఫెసిలిటేషన్ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారుసర్వీస్ ఓటరులకు పోస్ట్ ద్వారా చేస్తున్న పోస్టల్ బ్యాలట్ పత్రాల పంపిణి ప్రక్రియను కలెక్టర్ పరిశీలించి తహసీల్దార్, ఎంపీడీఓ కి పలు సూచనలు జారీ చేశారు. సర్వీస్ ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా తగు ఏర్పాట్లు చేయాలన్నారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని, నిబంధనలకు అనుగుణంగా ఎన్నికల విధులను సక్రమంగా నిర్వర్తించాలని కలెక్టర్ సూచించారు.





## ర్యాండమైజేషన్ కేటాయింపు ప్రక్రియ ద్వారా పూర్తి

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**



జనగామ జిల్లా సూర్యప్రతినిధి, డిసెంబర్ 4, మేజర్ న్యూస్ సూర్య: గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా తొలి విడత పోలింగ్ కోసం సిబ్బంది ని గురువారం ర్యాండమైజేషన్ కేటాయింపు ప్రక్రియ ద్వారా పూర్తి చేసినట్లు ₹జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారుగ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా మొదటి దశ పోలింగ్ కై ర్యాండమైజేషన్ ప్రక్రియ సాధారణ ఎన్నికల అబ్జర్వర్ రవి కిరణ్, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్₹ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ పూర్తి పారదర్శకంగా జరిగిన ఈ ర్యాండమైజేషన్ ప్రక్రియ ద్వారా మొదటి దశ లో 3042 పి ఓ, ఓ. పి. ఓ 3899, రెండవ దశ జరిగిన ర్యాండమైజేషన్ ద్వారా పి ఓ. 1138, 1552 ఓ పి ఓ లను ఎంపిక చేసినట్లు తెలిపారు

# ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

## పాసిగడ్డ తండాలో కళాజాత

చిట్యాల డిసెంబర్ 4 మేజర్ న్యూస్: ఓటర్లు ప్రలోభాలకు లొంగకుండా తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని కళాకారుడు మైస ఎర్రన్న అన్నారు. గురువారం మండలంలోని పాశుగడ్డ తండలో ఓటు హక్కుపై కళాజాత నిర్వహించారు. ఈ సందర్భంగా కళాబృందం నాయకుడు మైస ఎర్రన్న మాట్లాడుతూ జిల్లా పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో పంచాయతీ ఎన్నికలలో ప్రజలకు ఓటు హక్కు వినియోగంపై అవగాహన కోసం టి.ఎస్. ఎస్. కళాకారులు కళాజాత కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ప్రజలకు ఓటు హక్కు ప్రాముఖ్యత, ఎన్నికల ప్రవర్తనా నియమావళి, స్వేచ్ఛగా ఎన్నికలలో ప్రతి ఓటరు భాగస్వామ్యం కీలకమని సందేశాన్ని అందించారు. శాంతియుతంగా, పారదర్శకంగా, ప్రతి ఓటరు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా, వినియోగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాకారులు, దుప్పటి రవి, ఈర్ల సాగర్, ఎండి ఖలీల్ పాషా, కొండపర్తి స్వప్న, కంచర్ల శ్యామల, గడ్డం రజిత తదితరులు పాల్గొన్నారు.



## పదోన్నతులతో పాటు బాధ్యతలు పెరుగుతాయి

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**



హనుమకొండ సూర్యప్రతినిధి, డిసెంబర్ 3, మేజర్ న్యూస్ సూర్య: పదోన్నతులతో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయని సీపీ తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ అర్మ్డ్ విభాగం ఏ. ఆర్ అసిస్టెంట్ సబ్ ఇన్స్ స్పెక్టర్లు గా పొందిన మల్లారెడ్డి, సాదిక్ అలీ,బీర్ దేవ్ లు గురువారం వరంగల్ పోలీస్ కమిషనర్ ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పాగుచ్చాలను అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ అధికారులు అప్పగించిన పనులను సమర్ధవంతంగా పూర్తి చేయడంతో పాటు పోలీస్ శాఖకు పేరు ప్రతిష్ట పెంచే విధంగా విధులు నిర్వహించాలని సీపీ తెలిపారు.

## ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా రోశయ్య సేవలు చిరస్మరణీయం

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



ములుగు, సూర్యప్రతినిధి డిసెంబర్ 4 (మేజర్ న్యూస్): ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల గవర్నర్ గా పనిచేసిన కొణిజేటి రోశయ్య అందించిన సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. గురువారం కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కొణిజేటి రోశయ్య వర్ధంతి కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు, ఇతర అధికారులతో కలిసి హాజరై రోశయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆర్థిక మంత్రిగా ఎన్నో సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టారని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేసి రాష్ట్రాన్ని వినూత్న సంస్కరణలతో అభివృద్ధి చేశారని తెలిపారు. అనంతరం తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల గవర్నర్ గా పని చేసి విశిష్ట సేవలు అందించారని తెలిపారు. రాజకీయాలలో స్వచ్ఛమైన వ్యక్తిగా గుర్తింపు పొందారని, రోశయ్య వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. మహనీయుల ఆశయాలను సాధించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ రాజ్ కుమార్, పర్యవేక్షకులు మహేష్ బాబు, మంజుల, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్



వరంగల్, డిసెంబర్ 4, మేజర్ న్యూస్ సూర్య: గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా పోలింగ్ సిబ్బంది రెండవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు బాలమాయా దేవి, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద ల సమక్షంలో గురువారం నిర్వహించారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల వీ.సీ హాల్ లో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ ర్యాండమైజేషన్ జరిపించారు. ఈ ప్రక్రియను సాధారణ పరిశీలకులు, కలెక్టర్ లు నిశితంగా పరిశీలించారు. జిల్లాలోని వరంగల్, నర్సంపేట రెవెన్యూ డివిజన్లలోని ఒక్కో మండలం వారీగా ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, ఓ.పీ.ఓలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. స్థానికత, విధులు నిర్వర్తిస్తున్న మండలం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని, ర్యాండమైజేషన్ ద్వారా స్థానికేతర సిబ్బందిని పోలింగ్ విధుల కోసం ఎంపిక చేశారు. జిల్లాలోని మొదటి విడతలో గల 91 గ్రామ పంచాయతీల సర్పంచ్, 800 వార్డు స్థానాలకు ఎన్నికల నిర్వహణ కోసం 20 శాతం రిజర్వ్ స్టాఫ్ కలుపుకుని ప్రిసైడింగ్ అధికారులతో పాటు, ఓ.పీ.ఓల ర్యాండమైజేషన్ జరిపారు. ర్యాండమైజేషన్ ప్రక్రియలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పీ సీఈఓ రామిరెడ్డి, డీపీఓ కల్పన, తదితరులు పాల్గొన్నారు.



# డ్రగ్స్ రహిత జిల్లా లక్ష్యంగా పనిచేయాలి

### రైల్వే, బస్ స్టేషన్లలో నిఘా పెంచి ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ అండ్ మేజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,డిసెంబర్ 4, మేజర్ న్యూస్ (సూర్య ): జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా చేయడంలో అధికారులు, పోలీసు శాఖ సమన్వయంతో కృషి చేయాలని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ తెలిపారు. గురువారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలోజిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ రెవెన్యూ అదనపు కలెక్టర్ కె.అనిల్ కుమార్ తో కలిసి నేషనల్ నార్కోటిక్స్ కో-ఆర్డినేషన్ జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎవరైనా మాదక ద్రవ్యాల రవాణా, వినియోగం చేస్తే ఎన్డీపీఎస్ చట్టం ప్రకారం శిక్షార్హులవుతారని తెలిపారు. మాదక ద్రవ్యాల నియంత్రణకు ముఖ్యంగా యువతను దృష్టిలో ఉంచుకుని జిల్లాలోని కళాశాలల్లో పోలీసు శాఖ ద్వారా అవగాహన





కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. మాదకద్రవ్యాల అలవాటుకు ఎవరూ బానిసలు కారాదని, ముఖ్యంగా యువత మేల్కొని డ్రగ్స్ను వదులుకోవాలని సూచించారు. వైద్య, ఆరోగ్యం, రెవెన్యూ, విద్య, అటవీ, డ్రగ్స్ తదితర శాఖల అధికారులు అందరూ పోలీసు శాఖతో సమన్వయం చేసుకుని మాదక ద్రవ్యాల నియంత్రణకు కృషి చేయాలని తెలిపారు. జిల్లాలోని రెవెన్యూ, మార్కెటింగ్, అటవీ, పోలీసు అన్ని చెక్పోస్టుల్లో పటిష్ట నిఘా పెట్టాలని చెప్పారు. డిగ్రీ, ఇంటర్మీడియట్ కాలేజీల ప్రిన్సిపాల్స్, ఎంఈవోలతో శిక్షణా అవగాహన కార్యక్రమాలు చేయాలని, అలాగే అందరూ వైద్యాధికారులు, ఏరియా హాస్పిటల్స్, సీహెచ్సీలలో ఎక్కడైనా మాదక ద్రవ్యాలు సేవించి ఎవరైనా వస్తే అలాంటి వారి వివరాలను పోలీసు శాఖకు అందజేయాలని సూచించారు. అలాగే వీఆర్ఏ, వీఆర్వోలకు గ్రామాల్లో డ్రగ్స్ సేవిస్తున్న వారి వివరాలను తెలియజేసేలా తగు ఆదేశాలు జారీ చేయాలని ఆర్డీవోలకు సూచించారు.జిల్లాలో విస్తృత ప్రత్యేక తనిఖీలు నిర్వహించి డ్రగ్స్ ల నాణ్యత ప్రమాణాలు, మందుల చిట్టి లేకుండా మందులు లేకుంటే ఎట్టి పరిస్థితిలో మందులు పంపిణీ చేయబడదని సంబంధిత మెడికల్ షాపుల యజమానులకు తెలిపాలన్నారు.సమావేశంలో డీఎస్పీ తిరుపతి రావు,ఎక్సైజ్ శాఖ అధికారి కిరణ్ కుమార్, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి దేశీ రామ్ నాయక్, జిల్లా వ్యవసాయ అధికారి విజయ నిర్మల, డ్రెస్ ఇన్స్పెక్టర్ ఉమారాణి, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా సాయి కార్యచరణ ప్రణాళికను 6వ తేదీ లోపు పూర్తి చేయాలి

### నీతి అయోగ్ ఆధ్వర్యంలో ఉన్నత సాయి సమీక్ష సమావేశం

### పాల్గొన్న జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

### దేశ వ్యాప్తంగా ఎంపిక చేసిన 100 జిల్లాలలో జనగామ జిల్లా ఎంపిక

జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, డిసెంబర్ 4, మేజర్ న్యూస్: పిఎండిడికేవై పథకాన్ని త్వరితగతిన అమలు చేయడానికి వీలుగా జిల్లా స్థాయి కార్యచరణ ప్రణాళికను డిసెంబర్ 6వ తేదీ లోపు తప్పనిసరిగా పూర్తి చేయాలని ఉన్నతాధికారులు ఆదేశించారు. గురువారంప్రధాన మంత్రి ధన్-ధాన్య కృషి యోజన క్రింద రైతుల ఆదాయాన్ని పెంచడానికి, వ్యవసాయ ఉత్పాదకతను మెరుగుపరచడానికి ఉద్దేశించిన పథకానికి దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన 100 జిల్లాల్లో జనగామ జిల్లా ఎంపీక అయిన నేపథ్యంలో ఆయా జిల్లా ల కార్యాచరణ ప్రణాళిక తయారీపై నీతి ఆయోగ్ సీఈఓ ఆధ్వర్యంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో వివిధ రాష్ట్రాల ముఖ్య కార్యదర్శులు, జిల్లా కలెక్టర్లు వర్చువల్గా పాల్గొన్నారు. వీసీ లో మొత్తం ఆరు రాష్ట్రాలు ఒడిశా, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, కేరళ పాల్గొనగా జిల్లా నుండి కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ హాజరైనారు. ఈ సందర్భంగా పీఎండీడీకేవై పథకాన్ని



త్వరితగతిన అమలు చేయడానికి వీలుగా, జిల్లా స్థాయి కార్యాచరణ ప్రణాళికను డిసెంబర్ 6వ తేదీలోపు తప్పనిసరిగా పూర్తి చేయాలని ఉన్నతాధికారులు ఆదేశించారు. కార్యాచరణ ప్రణాళికలో పంటల వైవిధ్యీకరణ, నీటిపారుదల సౌకర్యాలు, పంట కోత అనంతరం నిల్వ వసతులు, రుణ సదుపాయాలను మెరుగుపరచడం వంటి అంశాలపై దృష్టి సారించాలని సూచించారు. ఈ పథకం ద్వారా జిల్లాలో వ్యవసాయ రంగం మరింత బలోపేతం అవుతుందని, రైతులకు రెట్టింపు ఆదాయం లభిస్తుందని జిల్లా కలెక్టర్ తెలిపారు వీసీ లో ఆయా రాష్ట్రాల ముఖ్య కార్యదర్శులు, వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శులు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు, అనుబంధ వ్యవసాయ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.





దేవరుప్పుల డిసెంబర్ 04 మేజర్ న్యూస్ (సూర్య): దేశానికి పట్టుకొ మ్మలు గ్రామాలు.. గ్రామ పంచాయతీ అభివృద్ధి ధ్యేయంగా గ్రామం కోసం మీ సేవకుడిగా పని చేస్తానని బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఏల సుందర్ అన్నారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నిలబెట్టిన అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నాను దేవరుప్పుల గ్రామ ప్రజలారా నన్ను ఆశీర్వదించండి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా.. పారదర్శక పాలన సమాన అభివృద్ధిగా పని చేస్తానని అన్నారు. ప్రజలతో కలిసి గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తానని ప్రతి కుటుంబానికి మేలు చేసేలా నిత్యం మీ మధ్యలోనే ఉంటూ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కష్టపడి పని చేస్తానన్నారు. గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉంటానని మీ ఆశీర్వాదమే నా గెలుపుకు లక్ష్యమని అన్నారు. ఒక్కసారి సర్పంచ్ గా నన్ను గెలిపించి ఆశీర్వదించండి గ్రామ అభివృద్యే లక్ష్యంగా ముందుకు సాగుతానని అన్నారు. విద్యావంతుడిని గ్రామంలోని ప్రతి సమస్యపై అవగాహన ఉన్న నాయకుడిగా ఆశీర్వదిస్తే అభివృద్ధి చేస్తానని అన్నారు. గ్రామ ప్రజల సమిష్టి కృషితో గ్రామ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించి గ్రామస్తుల సహాయంతో, గ్రామ పంచాయితీని అభివృద్ధి చేస్తానని అన్నారు.



## కోతుల సమస్య పరిష్కారం దిశగా ముందడుగు వేశా

దేవరుప్పుల మండల కేంద్రంలోని ఆర్టీసీ కాలనీ పాత ఊరు కొత్తవాడలో ప్రజలు రైతులు కోతుల బెడద నుండి ఇబ్బందులు పడుతుంటే కోతుల సమస్య పరిష్కారం దిశగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సూచనల మేరకు తిరుపతి నుండి మంకీ క్యాచెస్ స్పెషల్ టీం ను పిలిపించి దాదాపు 2000 వేల కోతులను పట్టించి అడవులలో వదిలేసి ప్రజలకు నా వంతు మేలు చేశాను. గ్రామ ప్రజలు నన్ను దీవించి సర్పంచిగా గెలిపిస్తే భవిష్యత్తులో మన గ్రామంలో కోతుల బెడద లేకుండా కృషి చేస్తానని మాటిస్తున్నాను.

**బీఆర్ఎస్ పార్టీ దేవరుప్పుల గ్రామ సర్పంచ్ అభ్యర్థి ఏల సుందర్**

**సామాజిక సేవకు ప్రతిరూపం ఏల సుందర్**

**ప్రజల ఆశీర్వాదమే నాకు కొండంత అండ ఏల సుందర్**

# నన్ను ఆశీర్వదించండి..

## గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా

### తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని బ్రిడ్జిపై రేలింగ్ నిర్మింపజేశా

దేవరుప్పుల మండల కేంద్రంలోని వాగుపై ఉన్న బ్రిడ్జి మూల మలుపు వద్ద తరచూ ద్విచక్ర వాహనదారులు ప్రమాదానికి గురవుతున్నారని ప్రయాణికుల సౌకర్యార్థం ప్రమాదాలు జరగకుండా రేలింగ్ నిర్మాణం చేయించి వాహన దారులకు ప్రమాదాలు జరగకుండా సౌకర్యవం తమైన కృషి చేశానని అన్నారు.





### గణేష్ మండపాల నిర్వాహకులకు సౌండ్ సిస్టంలు విరాళాలు అందజేశా..

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత ప్రాప్తిస్తుందని ప్రతి ఒక్కరు సామాజిక సేవా కార్యక్రమాలను అలవర్చు కోవాలని గణేష్ మండపాల నిర్వాహకులకు సౌండ్ సిస్టంలు విరాళాలు అందజేసి భక్తి భావంతో సమాజంలో శాంతి తో పాటు జ్ఞాన సముపార్జన సాధ్యమవుతుందని ఈ సేవా కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు.

### ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు అందజేశా

దేవరుప్పుల మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల లోని ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసి స్తున్న విద్యార్థులకు తమ వంతు సహా యంగా స్కూల్ బ్యాగులు నోట్ బుక్స్ షూస్ ఇతర స్టడీ మెటీరియల్ అందజేసి విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేశాను.











# ఎన్నికల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యం



**జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

**పంచాయతీ ఎన్నికలపై ఎన్నికల కమీషనర్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 4,మేజర్ న్యూస్ (సూర్య): పంచాయతీ ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోస్టల్ బ్యాలెట్ కు దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్క ఎన్నికల సిబ్బందికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యం కల్పించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.పంచాయతీ ఎన్నికలపై రాష్ట్ర ఎన్నికల కమీషనర్ ఐ. రాణి కుముదిని నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో, ఎన్నికల సాధారణ పరిశీలకులు మధుకర్ బాబు తో కలిసి పాల్గొన్నారు. పంచాయతీ ఎన్నికల ఫలితాల ప్రకటన నియమాలు, ఏకగ్రీవ స్థానాలలో ఉప సర్పంచ్ ఎన్నిక, పోస్టల్ బ్యాలెట్ ఏర్పాటు, నామినేషన్ల పై వచ్చే ఫిర్యాదులు, తదితర అంశాల పట్ల ఎన్నికల కమిషనర్ రివ్యూ నిర్వహించి వార్డు సభ్యులంతా ఏకగ్రీవంగా ఎన్నికైన చోట ఉప సర్పంచ్ ఎన్నికలకు చర్యలు తీసుకోవాలని, ఏకగ్రీవంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ పోస్టులకు సంబంధించి ఫలితాలు నిబంధనల ప్రకారం ప్రకటించాలని అన్నారు. అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పంచాయతీ ఎన్నికల పోస్టల్ బ్యాలెట్ వచ్చిన ప్రతి దరఖాస్తు పరిశీలించి తప్పని సరిగా అర్హులకు పోస్టల్ బ్యాలెట్ అందించాలని, ప్రతి గ్రామం, మండలాల వారీగా వివరాలు సేకరించి సంబంధిత రిటర్నింగ్ అధికారులు పోస్టల్ బ్యాలెట్ జారీ చేసేలా చూడాలని అన్నారు.మొదటి విడత పోలింగ్ జరిగే గ్రామాల్లో ఓటు హక్కు ఉండి ఎన్నికలు విధులు నిర్వహించే సిబ్బంది డిసెంబర్ 8 నాడు, రెండవ విడత వారికి 12 నాడు, మూడవ విడత వారికి 15 నాడు ఫెసిలిటేషన్ కేంద్రాలలో పోస్టల్ బ్యాలెట్ ఓటు వేసేలా ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్ సూచించారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద వెబ్ కాస్టింగ్ , సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాల వద్ద మైక్రో అబ్జర్వర్ నియామకం చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో జెడ్పీ సీఈఓ పురుషోత్తం, రెవెన్యూ డివిజన్ అధికారి కృష్ణవేణి, డిపిఓ హరిప్రసాద్, సిపిఓ శ్రీనివాస్, సంబంధిత అధికారులు కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# పడకేసిన పశు వైద్యశాల



**కనిపించని వైద్యాధికారి**

**అటెండర్ అధికారిలాగా సమాధానం**



తొర్రూర్ డిసెంబర్ 4 మేజర్ న్యూస్ (సూర్య) : తొర్రూర్ డివిజన్ కేంద్రంలో అమ్మాపురం వెళ్లే రహదారి పక్కన పశు వైద్యశాల ఉండడం జరిగింది.



కానీ అక్కడ వైద్యాధికా రి తన ఇష్టానుసారంగా విధులు నిర్వహిస్తూ కంటికి కనపడకుండా పోతుందని స్థానిక రైతులు వాపోతున్నారు. అటెండర్ ను ఎవరు అడిగినా ఇప్పుడే బయటికి వెళ్లిందని తప్పుడు సమాచారం చేస్తున్న వైనం. ఏదైనా మందు అడిగితే లేదని నాకు తెలియదని అటెండర్ చెప్పడం విశేషం. కానీ వైద్యాధికారి మాత్రం వరంగల్లో ఉంటూ అటెండర్ కు ఫోన్ లోనే మాట్లాడుతూ విధులు నిర్వహిస్తుందని ఆరో పణలు వినిపిస్తున్నాయి. స్థానిక రైతులు మాత్రం ఇది నిజమే అని చెప్పుకొస్తున్నారు. గ్రామాల్లో రైతులకు సీజన్ వ్యాధుల పట్ల పశువులకు ఎలాంటి జాగ్రత్తలు పాటించాలో అవగాహన కల్పించవ లసిన అధికారి గ్రామాల్లో తిరగకుండానే, పశు వైద్యశాలకు రాకుండా నే విధులు నిర్వహిస్తుందంటే ఆమె రాజకీయ పలుకుబడే కారణమని ప్రజలు బావాటంగా చర్చించుకుంటున్నారు. జిల్లా ఉన్న తాధికారు లు ఈ అంశంపై స్పందించి సమయపాలన పాటించకుండా విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తున్న వెటర్నరీ వైద్యాధికారిపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# గొర్రెల చోరీ ముఠా అరెస్ట్

**కార్లలో వచ్చి... మేకలు,గొర్రెల చోరీ**

**చాకచక్యంగా పట్టుకున్న గీసుగొండ పోలీసులు**

**రూ.1.60 లక్షలు స్వాధీనం..2 కార్లు సీజ్**

**నిందితులు గతంలో పట్టుబడిన వారే**

**వివరాలు వెల్లడించిన మామునూరు ఏసిపి వెంకటేష్**

గీసుగొండ డిసెంబర్ 04 మేజర్ న్యూస్ (సూర్య): గొర్రెల దొంగతనాలకు పాల్పడే నలుగురు దొంగలను పట్టుకొని అరెస్టు చేసి రిమాండ్ కి తరలించినట్టు మామునూరు ఏసిపి వెంకటేష్ తెలిపారు.ఏసిపి వెంకటేష్ చోరికి సంబంధించిన వివరాలు వెల్లడించారు.మండలంలోని ఊకల్ క్రాస్ వద్ద గీసుకొండ పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా నర్సంపేట మండలానికి చెందిన బాదావత్ సాయి చరణ్ ,వరంగల్ పోచంమైదానికి



చెందిన ఎండి గౌస్ పాషా,కాశిబుగ్గ కు చెందిన కోటి విశ్వతేజ,వర్ధన్నపేట ఇల్లందు గ్రామానికి చెందిన రాయపురం సాయి అనుమానస్పదంగా వెళ్తున్న రెండు కార్లను తనిఖీ చేయగా గొర్లకు సంబంధించిన వెంట్రుకల ఆనవాలు కనిపించగా వారిని పోలీస్ స్టేషన్ కు తరలించి విచారణ చేపట్టగా,వారి వద్ద రూ.1లక్ష60వేలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.నిందితులు గతంలో వరంగల్ కమిషనరేట్ పరిధిలో దొంగతనాలకు పాల్పడగా అరెస్ట్ చేసి జైలుకు వెళ్లి వచ్చారని తెలిపారు.ఈ నలుగురు దొంగలు వారి పంథాను మార్చుకొని



ఇండ్లలో చోరీకి బదులుగా గొర్రెల దొంగతనాలు చేయడం మొదలు పెట్టారన్నారు.చోరీ చేసిన గొర్రెలను వర్ధన్నపేట ప్రాంతానికి చెందిన వెంకన్న అనే మాంసం విక్రయించే అతనికి అమ్మేవారని తెలిపారు.గతంలో కొమ్మాల గ్రామంలో తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ చేసి లక్ష ఐదు వేల రూపాయలు , అదేవిధంగా మామునూరు పరిధిలోని బొల్లికుంట గ్రామంలో ఇండ్లలో తాళాలు పగలగొట్టి చోరీలకు పాల్పడ్డారని వీరితో పాటు వారికి సహకరించిన వర్ధన్నపేట అంగడికి చెందిన వెంకన్న అనే వ్యక్తిని కూడా అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించినట్టు తెలిపారు.దొంగలను చాకచక్యంగా పట్టుకోవడం లో ప్రతిభ చూపిన గీసుకొండ పోలీసులను మామునూరు ఏసిపి వెంకటేష్ అభినందించారు.త్వరలో పురస్కారాలు అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గీసుకొండ సిఐ విశ్వేశ్వర్ , ఎస్.ఐ కె.కుమార్,కానిస్టేబుల్ విజయ్ , అరవింద్ సాయి హరి ,రజని కుమార్ లు తదితరులు ఉన్నారు.

# పంచాయతీ ఎన్నికలు నిబంధనల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలి



**రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని**
**పంచాయతీ ఎన్నికల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఎన్నికల సంఘం కమీషనర్**

హనుమకొండ, డిసెంబర్ 4 ,మేజర్ న్యూస్ సూర్య: పంచాయతీ ఎన్నికలు నిబంధనల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ.రాణి కుముదిని అన్నారు.పంచాయతీ ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని జిల్లా కలెక్టర్ లతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. పంచాయతీ ఎన్నికల ఫలితాల ప్రకటన నియమాలు, ఏకగ్రీవ స్థానాలలో ఉపసర్పంచ్ ఎన్నిక, పోస్టల్ బ్యాలెట్ ఏర్పాటు, నామినేషన్ల పై వచ్చే ఫిర్యాదులు, తదితర అంశాలపై ఎన్నికల కమిషనర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ వార్డు సభ్యులంతా ఏకగ్రీవంగా ఎన్నికైన గ్రామాలలో ఉప సర్పంచ్ నియామకం నిబంధనల ప్రకారం జరిగేవిధంగా చూడాలన్నారు. ఏకగ్రీవంగా ఎంపికైన గ్రామ సర్పంచ్ స్థానాలకు ఫారం -10 ప్రకారం ఫలితాల ప్రకటన చేపట్టాలని అన్నారు. నామినేషన్ల ప్రక్రియ ముగిసిన తర్వాత సంబంధిత గ్రామాలలో స్టేజ్ 2 రిటర్నింగ్ అధికారుల నియామకం పూర్తి చేయాలని తెలిపారు. నామినేషన్ల ప్రక్రియ చివరి దశకు చేరుకున్నందున సంబంధిత రిపోర్టులు టి- పోల్ లో పెండింగ్ లేకుండా నమోదు చేయాలన్నారు. ప్రతి గ్రామ పంచాయతీకి సంబంధించి వచ్చిన నామినేషన్ లలో వాలీడ్ నామినేషన్ వివరాలు అప్ డేట్ చేయాలని పేర్కొన్నారు.పోస్టల్ బ్యాలెట్ కోసం వచ్చిన ప్రతి దరఖాస్తు పరిశీలించి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలని, ప్రతి మండలంలో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేయాలని అన్నారు. బ్యాలెట్ పేపర్ నిబంధనల ప్రకారం ముద్రించాలని అన్నారు. ఎన్నికల ప్రచార సమయంలో ఎటువంటి ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలు జరుగకుండా పక్కా నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు. పంచాయతీ ఎన్నికలలో ఒక్క ఓటు కూడా చాలా ముఖ్యంగా మారుతుందని, అధికారులు అప్రమత్తంగా ఉంటూ అవసరమైన చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. లా అండ్ ఆర్డర్ అదనపు డిజిపి మహేష్ భగవత్ మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికల సందర్భంగా నిర్వహించే తనిఖీలలో అక్రమంగా నగదు, మద్యం, ఆభరణాలను ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు తరలించే పక్షంలో నిబంధనల ప్రకారం సీజ్ చేయాలని అన్నారు.ఈ సందర్భంగా మూడు విడతల నామినేషన్లు, ఏకగ్రీవ గ్రామ పంచాయతీలకు ఉప సర్పంచ్ ఎన్నికల నిర్వహణ, ఎన్నికలకు వినియోగించే బ్యాలెట్ పేపర్లు, పోస్టల్ బ్యాలెట్, తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ఎన్నికల కమిషర్ అడిగిన ప్రశ్నలకు హనుమకొండ జిల్లా వివరాలను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ వెల్లడించారు. హనుమకొండ జిల్లాలో మొదటి, రెండు విడతల్లో నామినేషన్ల స్వీకరణ పూర్తయిందని, మూడో విడత సర్పంచ్, వార్డు స్థానాలకు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. మొదటి విడతలో నాలుగు గ్రామపంచాయతీలు ఏకగ్రీవమయ్యాయని చెప్పారు. ఏకగ్రీవమైన గ్రామ పంచాయతీలకు ఉప సర్పంచ్ ఎన్నిక కూడా నిర్వహించామని పేర్కొన్నారు. జిల్లాలో ఐదు సర్పంచులు,153 వార్డు మెంబర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని తెలిపారు. ఏకగ్రీవంగా ఎన్నికైన వారికి ఫారం- 10 ఇవ్వడం జరిగిందన్నారు. స్టేజ్- 2 ఆర్వోలకు శిక్షణ పూర్తయిందని, నేటి నుండి జోనల్ అధికారులకు, మైక్రో అబ్జర్వర్లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల దృష్ట్యా ఓటరు స్లిప్పుల పంపిణీ కార్యక్రమం జరుగుతుందని, ఈ ప్రక్రియను మూడు రోజుల్లో పూర్తి చేస్తామన్నారు. జిల్లాలో ఏకగ్రీవ స్థానాలు, అందుకు గల కారణలు ఏమై ఉంటాయని రాష్ట్ర



ఎన్నికల కమిషనర్ అడిగిన ప్రశ్నకు జిల్లా కలెక్టర్ సమాధానమిస్తూ 95 వార్డులకు సింగిల్ నామినేషన్లు వచ్చాయని, ఇప్పటివరకు 153 వార్డులు ఏకగ్రీవం అయ్యాయని తెలిపారు. ఏకగ్రీవ సర్పంచ్, వార్డు స్థానాలకు డబ్బులతో కానీ, వేలంపాట ద్వారా జరిగినట్టు తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదన్నారు. దీనిపై ఎంపీడీవోలు, ఎంపిఓ, పోలీస్ అధికారులతో వివరణ తీసుకున్నామని పేర్కొన్నారు. పోస్టల్ బ్యాలెట్, సర్వీస్ ఓట్లకు దరఖాస్తు చేసుకున్న వారిలో కొందరు సదరు చిరునామాలో లేరని, వారి సరియైన చిరునామా ను గుర్తించేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ కు కలెక్టర్ స్నేహ శబరీష్ తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ ఫోటో వివరాలతో కూడిన ఓటరు స్లిప్పుల పంపిణీని త్వరగా పూర్తి చేయాలన్నారు. మొదటి విడత మూడు మండలాల్లో విధులు నిర్వర్తించే ప్రభుత్వ ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఎంపీడీవో కార్యాలయాల్లో ఓటరు ఫెసిలిటేషన్ సెంటర్ లను ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత, జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా పంచాయతి అధికారి లక్ష్మీ రమాకాంత్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మేన శ్రీను, జడ్పీ సీఈవో రవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# వాహనదారులు అప్రమత్తంగా ఉండాలి

**చలి కాలంలో డ్రైవర్ల జాగ్రత్తలపై జిల్లా ఎస్పీ సూచనలు**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 4,మేజర్ న్యూస్ (సూర్య): పొగమంచు వలన రోడ్డు, వాహనాలు, పాదచారులు, జంతువులు, మరియు సిగ్నల్స్ సరిగ్గా కనిపించవని వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ శబరిష్ సూచించారు. చలి కాలంలో డ్రైవర్లు ముందు ఉన్న వాహనాలు మరియు ఆగి ఉన్న వాహనాలు ఎంత దూరం ఉన్నాయో అంచనావేయడం కష్టం అవు తుంది. ఈ చలి కాలంలో డ్రైవర్లు ఈ క్రింద తెలిపిన జాగ్రత్తలు తీసుకుంటే ప్రమాదాలను నివారించవచ్చన్నారు. గమ్యస్థానానికి వెళ్ళవలసిన క్రమంలో కొద్దిగా ముందుగానే బయలుదేరండి. (పొగ మంచు వలన ఆలస్యం అయ్యే ప్రమాదం ఉంది కనుక ముందుగా బయలుదేరితే డ్రైవింగ్ చేస్తున్నప్పుడు తొందరగా వెళ్ళాలనే ఆలోచనను నివారించవచ్చు). అతివేగాన్ని మరియు ఓవర్ టేకింగ్ నివారించలన్నారు. లోబీమ్ లైట్లను వాడాలి. పొగ మంచు వలన హై బీమ్ లైట్ల నుండి వచ్చే కాంతి విచ్ఛిన్నమై ముందు చూడడం కష్టం అవుతుంది. లోబీమ్ లైట్లు ఉండటం వలన వెనుక లైట్లు, మిగతా వాహనదా రులకు క్లియర్ గా మీ వాహనం ఎంత దూరంలో ఉందో తెలుస్తుంది. ఫాగ్ లైట్లు ఉన్న యెడల, వాటిని వాడవల న్నారు.ముందు ఉన్న వాహనానికి మీ వాహనానికి మధ్య సురక్షిత దూరాన్ని ఉంచలన్నారు.నిర్దేశించబడిన లేన్లలో వాహనాన్ని నడపండి. (ఇష్టం వచ్చినట్లు లేన్ క్రమశిక్షణ లేకుండా నడపడం వలన ముందున్న వాహనాలను గుర్తించడం కష్టం అవుతుంది). వాహనాన్ని నడిపేటప్పుడు కొద్దిగా కిటికీ అద్దాలను దించండి. (అద్దాలను దించడంవలన పొగమంచు ఒకేదగ్గర కేంద్రీకృతం కాకుండా విచ్ఛిన్నం అవుతుంది. దాని వలన డ్రైవర్ దృష్టి మెరుగు పడుతుంది ).కొన్నిసార్లు పొగమంచు ఎక్కువ ఉన్న ప్రాంతాలలో కాసేపు వాహనాన్ని ఆపి మరల వాహనాన్ని నడపండి. (మీకు ముందు ఉన్న వాహనాలు, రోడ్డు సరిగ్గా కనిపించకపోతే వాహనాన్ని నడపవద్దు. లేనియెడల ముందున్న వాహనం ఎంతదూరం ఉందో అంచనా వేయడం కష్టం. గమ్యస్థానానికి వెళ్ళే తొందరలో తప్పులు చేయవద్దు).వాహనాలను సడన్ బ్రేక్ లు వేయడం వలన స్లిప్పరీ రోడ్ మీద వాహనం అదుపు తప్పేప్రమాదముంది. అందుచేత బ్రేక్ లను నెమ్మదిగా అప్లయ్ చేయాలని సూచించారు.

# ఘనంగా మినీ క్రిస్మస్ వేడుకలు

వర్ధన్నపేట డిసెంబర్ 4 మేజర్ న్యూస్ సూర్య : వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని చాల్సిడోలి ప్రార్ధన మందిరంలో గురువారం మినీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో కీస్తు జననం, సువార్త ప్రకటన, ప్రేమ సందేశం అందించారు. అనంతరం హైదరాబాదు తెలుగు బిషప్ కౌన్సిల్ వారి ఆధ్వర్యంలో చాల్సిడోలి ప్రార్ధన మందిరం సంఘ కాపరి పాపబత్తిని ప్రభుదాస్ న్ను బిషపై అభిషేకించారు. ఈ కార్యక్రమ లో బిషప్ కౌన్సిల్ అధ్యక్ష కార్యదర్శులు, సంఘ పెద్దలు తుమ్మల శోభన్,డాక్టర్ కొండేటి శ్రీనివాస్, బందెల మల్లేశం, పోచంపల్లి కుమారస్వామి, మేడ సుదర్శన్, స్వామి, బాల్య రమేష్, కిషన్, కొండేటి భాస్కర్, బిర్రు రాజు, సభ్యులు పాల్గొన్నారు.





# పంచాయతీ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలి

**వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని**



భూపాలపల్లి ,సూర్య ప్రతినిధి డిసెంబర్ 04 మేజర్ న్యూస్: గ్రామ పంచాయతీ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికలను ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు అండ్ కలెక్టర్లు, ఇతర అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సమావేశంలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. ఉపసర్పంచ్ ఎన్నిక పారదర్శంగా జరపాలన్నారు. ఇప్పటివరకు పూర్తి చేసిన నామినేషన్ల ప్రక్రియ, ఏకగ్రీవమైన సర్పంచ్, వార్డు సభ్యుల వివరాలపై నివేదిక అందచేయాలని ఎన్నికల అధికారులకు సూచించారు. ఎన్ని కలకు పట్టిష్ట పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే అధికారులకు శిక్షణను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఎన్నికల విధులు నిర్వహించే అధికారులందరూ పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటును వినియోగించుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఐడిఓసి నుండి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ, సాధారణ ఎన్నికల పరిశీలకులు ఫనీంద్ర రెడ్డి, .కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్,విజయలక్ష్మి, అన్ని విభాగాల నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనల ప్రకారం పంచాయతీ ఎన్నికల నిర్వహణ

### రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ.రాణి కుముదిని

### పంచాయతీ ఎన్నికల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఎన్నికల సంఘం కమిషనర్





జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, డిసెంబర్ 4, మేజర్ న్యూస్: జిల్లాలలో పంచాయతీ ఎన్నికలను నిబంధన ప్రకారం నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ. రాణి కుముదిని అన్నారు.పంచాయతీ ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ. రాణి కుముదిని జిల్లా కలెక్టర్లతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. పంచాయతీ ఎన్నికల ఫలితాల ప్రకటన నియమాలు, ఏకగ్రీవ స్థానాలలో ఉపసర్పంచ్ ఎన్నిక, పోస్టల్ బ్యాలెట్ ఏర్పాటు, నామినేషన్ల పై వచ్చే ఫిర్యాదులు, తదితర అంశాల పట్ల ఎన్నికల కమిషనర్ రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ వార్డు సభ్యులంతా ఏకగ్రీవంగా ఎన్నికైన గ్రామాలలో ఉప సర్పంచ్ నియామకం నిబంధనల ప్రకారం జరిగేలా చూడాలని అన్నారు. ఏకగ్రీవంగా ఎంపికైన గ్రామ సర్పంచ్ పోస్టులకు ఫారం 10 ప్రకారం ఫలితాల ప్రకటన చేపట్టాలని తెలిపారు.నామినేషన్ల ప్రక్రియ ముగిసిన తర్వాత సంబంధిత గ్రామాలలో స్టేజ్ 2 రిటర్నింగ్ అధికారుల నియామకం పూర్తి చేయాలని పేర్కొన్నారు. నామినేషన్ల ప్రక్రియ చివరి దశకు చేరుకున్నందున సంబంధిత రిపోర్టులు టి- పోల్ నందు పెండింగ్ లేకుండా నమోదు చేయాలని అన్నారు. ప్రతి గ్రామ పంచాయతీకి సంబంధించి వచ్చిన నామినేషన్ లలో వాలీడ్ నామినేషన్ వివరాలు అప్ డేట్ చేయాలని తెలిపారు. ప్రతి మండలంలో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేయాలని అన్నారు. బ్యాలెట్ పేపర్ నిబంధనల ప్రకారం ముద్రించాలని అన్నారు. ఎన్నికల ప్రచార సమయంలో ఎటువంటి ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలు జరుగకుండా పక్కా నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు. వీసీ లో అబ్జర్వర్ రవి కిరణ్ ≠ మాట్లాడుతూ జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం నియమ నిబంధన లకు తగ్గట్టు గా జరుగుతున్నాయని తెలిపారు. మొదటి దశ ఎన్నికల కోసం సంబంధిత ఎంపీడీఓ లకు బ్యాలట్ పత్రాల పంపిణి, ర్యాండమైజేషన్ , తదితర ప్రక్రియలన్ని సజావుగా పూర్తి చేసినట్లు తెలిపారు. కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూజిల్లా లో 10 సర్పంచ్ స్థానాలు, 228 వార్డ్ స్థానాలు ఏకగ్రీవం కాగా 7 గ్రామ పంచాయతీ లలో సర్పంచ్, వార్డ్ సభ్యుల స్థానాలు మొత్తం ఏకగ్రీవం అయ్యాయని తెలిపారు.ఎన్నికల కు సంబందించిన అన్ని ఏర్పాట్లు సాఫిగా జరుగుతున్నాయని తెలిపారు. అనంతరం కలెక్టర్ సంబంధిత అధికారులతో రివ్యూ చేస్తూ మొదటి దశ పోలింగ్ జరగనున్న మండలాలకు సంబందించిన స్పెషల్ అధికారులు బ్యాలెట్ పత్రాల వెరిఫికేషన్, ఆర్. ఓ. ల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని పర్యవేక్షణ చేయాలన్నారు తహసీల్దార్, ఎంపీడీఓ లతో సమన్వయము చేసుకుంటూ పోలింగ్ సజావుగా సాగేలా బాధ్యత వహించాలన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి రోశయ్య సేవలు చిరస్మరణీయం : మంత్రి సీతక్క



ములుగు, డిసెంబర్ 4, మేజర్ న్యూస్ సూర్య : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు,కర్ణాటక గవర్నర్గా విశిష్ట సేవలు అందించిన కొణిజేటి రోశయ్య సేవలు చిరస్మరణీయమని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీ ణాభివృద్ధి, మహిళా,శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. ములుగు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన రోశయ్య వర్ధంతి కార్యక్రమంలో వారి చిత్రపటానికి పూలమాల అర్పించి ఘన నివాళులు సమర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఆర్థిక మంత్రిగా అనేక సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టి, ముఖ్యమంత్రిగా వినూత్న సంస్కరణలతో రాష్ట్ర అభివృద్ధికి దారితీశారని పేర్కొన్నారు. తరువాత గవర్నర్గా రెండు రాష్ట్రాల్లోనూ ఆదర్శవంతమైన పరిపాలన చూపి రాజకీయాల్లో స్వచ్ఛతకు ప్రతీకగా నిలిచారని అన్నారు. మహనీయుల ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా పని చేయాలని సీతక్క పిలుపునిచ్చారు.

## ప్రశాంత వాతావరణం లో ఎన్నికలు నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్



జనగామ జిల్లా సూర్యప్రతినిధి, డిసెంబర్ 4, మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్ర ఎన్నికల సంఘం నియమ నిబంధన లకు అనుగుణంగా గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణం లో సజావుగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు.గురువారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆధ్వర్యంలోమొదటి దశ పోలింగ్ కి కావాలిసిన బ్యాలట్ పత్రాలను సంబంధిత ఎంపీడీఓ లకి అందజేశారు. స్ట్రాంగ్ రూమ్ లో జరిగిన ప్రక్రియ ను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొదటి దశ లో చిల్పూర్, ఘనపూర్, రఘునాథపల్లి, జాఫర్గడ్, లింగాల ఘనపూర్ మండలాల్లో జరగనున్న ఎన్నికలకు అవసరమయ్యే బ్యాలెట్ పత్రాలను, స్టేషనరి సామాను ను సంబంధిత ఎంపీడీవోలకు అందించామన్నారు.ఎంపిడిఓ లు తమ మండల పరిధిలో. ఎన్నికలు జరగ బోయే గ్రామపంచాయితీ వారిగా పోటీలో ఉన్న అభ్యర్థుల సంఖ్య కు ఫారం ఐగీ ఆధారంగా ఆర్ వో -ఐఐ కు ఓటరు జాబితాలోని ఓటర్ల సంఖ్యకు అనుగుణంగా కేటాయించాలని సూచించారు. ఆర్వో-2 ఆధ్వర్యం లో పోలింగ్ సిబ్బంది కి ఫారం 14 దరఖాస్తు చేసుకున్న వాళ్లు ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రం అందుబాటులో ఉంటుందని, మొదట విడత ఎన్నికలు జరిగే 5 మండలాల ఎంపిడిఓ కార్యాలయం యందు ఈ నెల 9న వినియోగించుకోవచ్చని తెలిపారు. ఆ మండలా లలో ఓటరు గా నమోదు అయిన వారు తమ ఎన్నికల నియామకం పత్రం ,ఓటరు గుర్తింపు కార్డు లేదా ఏదైనా గుర్తింపు కార్డు జిరాక్స్ ను ఫారం 14 కు జత చేసి సంబంధిత ఎన్నికల అధికారి అందచేయాలన్నారు.



## కలెక్టరేట్ లో మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య వర్ధంతి వేడుకలు

### రోశయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



హనుమకొండ , డిసెంబర్ 4, మేజర్ న్యూస్ సూర్య: హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలు లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, సహకార అధికారి సంజీవరెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, పర్యాటక శాఖ అధికారి శివాజీ, ఎస్సి కార్పొరేషన్ ఈడీ బాలరాజు, బీసీ వెల్ఫేర్ అధికారి నరసింహ స్వామి, మెప్మా పీడీ జోనా, జిల్లా అధికారులతో పాటు కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మేడారంలో బిఎస్ఎన్ఎల్ సేవలకు అంతరాయం

తాడ్వాయి డిసెంబర్ 4మేజర్ న్యూస్ సూర్య : మేడారం మహా జాతర పరిసరాలలో బిఎస్ఎన్ఎల్ సేవలకు అంతరాయం కొనసాగుతుంది.గత వారం రోజులుగా సెల్ సిగ్నల్స్ లేకపోవడంతో వినియోగదారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అంతేకాకుండా గత నెల రోజుల నుంచి మేడారం,ఊరటం, కన్నెపల్లి,నార్లాపూర్, రెడ్డిగూడెం,కొత్తూరు, జంపంగవాయి తదితర గ్రామాలలో ముమ్మరంగా మేడారం మహా జాతర అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి.ప్రస్తుతం సిగ్నల్స్ అంతరాయం కలుగుతున్నడంతో రాష్ట్ర నలుమూలల నుంచి మేడారం చెరుకునే భక్తులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. వ్యాపారులు,అధికారులు, కాంట్రాక్టర్లు,కూలీలు సైతం సమాచార సేకరణ లోపంతో అనేక విధాలుగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.దీనిపై సంబంధిత బిఎస్ఎన్ఎల్ అధికారులు స్పందించి మేడారం మహా జాతర పరిసరాలతో పాటు పరిసర గ్రామాల్లో సైతం బిఎస్ఎన్ఎల్ నెట్, సెల్ ఫోన్ సిగ్నల్ సేవలు అంతరాయం కలగకుండా కొనసాగించే విధంగా ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాలని భక్తులు ఆయా గ్రామాల ప్రజలు కోరుకుంటున్నారు.

# యువ విద్యావేత్తతోనే అభివృద్ధి సాధ్యం



## బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కిరణ్ కుమార్ గెలుపు కోసం సహకరించాలని పిలుపు

గోవిందరావుపేట, డిసెంబర్ 4 (మేజర్ న్యూస్ సూర్య) : గోవిందరావుపేట గ్రామ సర్పంచ్ గా విద్యావేత్త కిరణ్ కుమార్ ను గెలిపించాలని గ్రంథాలయ కమిటీ మాజీ చైర్మన్ బి.ఆర్.ఎస్ నేత గోవింద్ నాయక్ పిలుపునిచ్చారు. పంచాయతీ ఎన్నికలలో భాగంగా గురువారం సర్పంచ్ అభ్యర్థి కిరణ్ కుమార్





ఉంగరం గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఆలూరి శ్రీనివాసరావు, మాజీ ఉపసర్పంచ్ హనుమంతరావు, మండల పార్టీ అధ్యక్షులు నరసింహ నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షులు రమేష్, నేతలు మాచినేని సాంబశివరావు, కీర్తి రవి, గోగినేని వెంకటేశ్వరరావు, బొల్లం శివ, కర్ణాకర్, కీర్తి రవి, అజయ్, గాంధీ, వెంకటేశ్వర్లు, గట్టయ్య, ఫక్రుద్దీన్, ఇంద్రారెడ్డి, లింగారెడ్డి, రామారావు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

### గీసుగొండ సీఐ - డి.విశ్వేశ్వర్

### ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ పై కళాశాల విద్యార్థులకు అవగాహన

గీసుగొండ డిసెంబర్ 04 మేజర్ న్యూస్ (సూర్య): సైబర్ నేరాల బారిన పడకుండా విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని గీసుగొండ సీఐ డి.విశ్వేశ్వర్ తెలిపారు.సైబర్ నేరాలపై అవగాహనకు రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ' ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్' కార్యక్రమం గీసుగొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగింది.ఈ సందర్భంగా సీఐ డి.విశ్వేశ్వర్ మాట్లాడుతూ.. పేద,ధనిక తేడా లేకుండా అందరూ సైబర్ నేరాలకు గురవుతున్నారని చెప్పారు.అత్యాశ వల్లే చాలా మంది నష్టపోతున్నారని,సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు.అపరిచితులు ఫోన్లకు






పంపించే మెసేజ్ లింకులను ఓపెన్ చేయవద్దన్నారు. విద్యా ర్థులు సెల్ ఫోన్లకు దూరంగా ఉం డాలన్నారు. పోలీసు శాఖ సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమా లను విస్తృతంగా నిర్వహి స్తుం దన్నారు.ఎవరైనా ఫోన్ చేసి బ్యాంకు ఖాతా,ఏటీఎం పిన్,ఓటీ ఈ నెంబర్లు అడిగితే చెప్పవద్దన్నా రు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1903కు లేదా పోలీసులకు సమాచారం అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శోభాదేవి ,ఎస్ఐ కె.కుమార్,విద్యార్థులు పాల్గొన్నారు.



## జిల్లా న్యాయమూర్తిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్ పి కేకన్ సుధీర్ రామనాథ్ ఐపిఎస్



ములుగు క్రైమ్, డిసెంబర్ 4: (మేజర్ న్యూస్ సూర్య): ములుగు జిల్లా ఎస్ పి గా బాధ్యతలు స్వీకరించిన ములుగు జిల్లా పోలీస్ అధికారి సుధీర్ రామనాథ్ కేకాన్ ఐపీఎస్ ములుగు జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి ఎస్ వి పి సూర్య చంద్ర కళ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ మర్యాదపూర్వక సమావేశంలో జిల్లా న్యాయవ్యవస్థ, పోలీస్ శాఖల మధ్య సమన్వయం, కేసుల త్వరితగతిన పరిష్కారానికి అవసరమైన సహకారం వంటి అంశాలపై పరస్పరంగా చర్చించారు. జిల్లా శాంతి భద్రతలను మరింత బలోపేతం చేయడంలో పరస్పర సహకారం కొనసాగుతుందని ఎస్ పి పేర్కొన్నారు. సెషన్స్ జడ్జి సూర్య చంద్ర కళ నూతన ఎస్పీకి శుభాకాంక్షలు తెలియజేసారు. న్యాయవ్యవస్థపోలీస్ వ్యవస్థల మధ్య సమన్వయం ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు దోహదపడుతుందని తెలిపారు.

## ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరగాలి భూపాలపల్లి జిల్లా ఎస్పీ సంకీర్త్



మల్హర్, డిసెంబర్ 04 మేజర్ న్యూస్ సూర్య : ప్రశాంతమైన వాతావరణంలో పంచాయతీ ఎన్నికలు జరుపుకోవాలని జిల్లా భూపాలపల్లి ఎస్పీ సంకీర్త్ తెలిపారు. మూడో విడతగా కొనసాగుతన్న నామినేషన్ల ప్రక్రియలో భాగంగా గురువారం మండలంలోని కొయ్యూర్ గ్రామంలోని నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం కొయ్యూరు పోలీస్ స్టేషన్ ను సందర్శించి మాట్లాడారు. ప్రజలు తమ ఓటు హక్కును ప్రశాంతంగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెర్టికల్ డిఎస్పి నారయణ్ నాయక్, కొయ్యూరు ఎస్ఐ వడ్లకొండ నరేష్ కొయ్యూరు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రజల పక్షాన పోరాటం చేస్తే అక్రమ కేసులు పెడ్తరా

**సపాయి కార్మికుడికున్న విలువ పోలీసులకు లేకుండా పోతాంది**

**కోర్టులు మందలించినా పోలీసుల్లో మార్పు రావట్లే**

**ఎన్ని అక్రమ కేసులు పెట్టినా వెనక్కి తగ్గేదు లేదు**

**మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**



కాటారం, డిసెంబర్ 04, మేజర్ సూర్య న్యూస్: ప్రజల పక్షాన పోరాటం చేసే వాళ్లపై అక్రమ కేసులు పెట్టించే నీతిమాలిన పనులు దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు అలవాటేనని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ విమర్శించారు. ఇటీవల అక్రమకేసులో జైలుకు వెళ్లి బెయ్పు వచ్చిన కాటారం మండలం గంగారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు చల్లా శేఖర్రెడ్డిని పుట్ట మధు గురువారం పరామర్శించి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ గంగారం గ్రామంలో చల్లా శేఖర్రెడ్డి ప్రజల పక్షాన గ్రామపంచాయతీలో ప్రజల డబ్బుల వసూళ్ల అన్యాక్రాంతం అయ్యాయని పోరాటం చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం దుద్దిళ్ల శ్రీధర్ నేతృత్వంలో అక్రమ కేసు పెట్టారని అన్నారు. కేసులు నిజమైనవి అయితే కనీసం 15రోజులు జైల్లో ఉండాలే కానీ మూడు రోజుల్లోనే బెయిల్ రావడంతో అక్రమకేసులు అని అర్థం అవుతుందన్నారు. ఎన్నిసార్లు దుద్దిళ్ల నైజాన్ని చెప్పినా పోలీసుల్లో మార్పు రావడం లేదని, మంత్రి పదవి ఎప్పుడు వస్తే అప్పుడు ఖాకీ దుస్తుల విలువ తీసేసుకుంటాండ్లని ఆయన అన్నారు. అందుకే సపాయి కార్మికుడికి ఉన్న విలువ ఖాకీలకు లేదని ఇప్పటికే చెప్పామని అన్నారు. అయినా మార్పు రావడం లేదని బారత రాజ్యాంగాన్ని అనుసరించి పోలీసు ఉద్యోగాలు పొందిన వారికి లాఠీ, తుపాకి ప్రజలను రక్షించడానికే ఇచ్చారని, కానీ నీచమైన పనులు చేస్తున్న పోలీసులకు ప్రాయశ్చిత్యం తప్పదన్నారు. అన్నం పెట్టి మంత్రి పదవి రావడానికి కాటారం మండల ప్రజలకే కారణమని, కాటారం ప్రజలు పెట్టిన బిక్షతోమంత్రి అయి ఈ ప్రాంత ప్రజలనే హింసిస్తూ అరిగోస పెడుతున్నాడని ఆయన వాపోయారు. అధికారంలో ఉంటే ఒక రకంగా అధికారంలో లేకపోతే ఒకరకంగా ఊసరవెల్లిలా ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ వ్యవహరిస్తారని అన్నారు. ఆనాడు మందుబస్తాల కోసం ధర్నా చేసి ప్రజల పక్షాన నిలబడితే తనపై రౌడీషీట్ పెట్టారని ఆయన గుర్తు చేశారు, అలాగే జోడు శ్రీను, శేఖర్రెడ్డి, పూదరి సత్యనారాయణగౌడ్లపై అక్రమ కేసులు పెట్టారని, కోర్టుకు పోతే ఏ కేసులో పస లేదని వెంటనే బెయిల్ మంజూరీ చేశారన్నారు.అంతేకాకుండా భూపాలపల్లి న్యాయమూర్తి ఇది ఫేక్ కేసు అని అర్డర్ ఇచ్చారని, ఉన్నత చదువులు చదివి ఎల్ఎల్బీ చేసిన దుద్దిళ్ల శ్రీధర్ తల ఎక్కడ పెట్టుకుంటాడని ప్రశ్నించారు. దేవెందర్ రెడ్డి ప్రజల సోమ్ము వాడుకుంటాండ్లని పోరాటం చేస్తే కేసు పెట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. పదేండ్లు జెండా మోసిన దేవేందర్రెడ్డి ఆలోచన చేయాలని ... గుండ్రాత్పల్లిలో ప్రభాకర్రెడ్డి, గంగారంలో దేవెందర్రెడ్డిలు అనేక దందాలు చేసి ఆ కుటుంబానికి సేవ చేశారని, ఈనాడు కూడా ఇంకా కాంగ్రెస్ జెండాలు, దుద్దిళ్ల ఫోటోలు పెట్టుకోవడంపై ఆలోచన చేయాలన్నారు. మిమ్మల్ని వాడుకుని కరివేపాకులా తీసేస్తారని, ఇక్కడ మీకు పతార లేకపోవడంతోనే మీ ఇంటి ఆడవాళ్లతో పోలీస్స్టేషన్కు పోయి కేసు పెట్టే పరిస్థితి వచ్చిందనే విషయాన్ని గమనించాలన్నారు. ఇప్పటికి దుద్దిళ్ల కుటుంబం ఎక్కడా కన్పించరు కానీ మీ ఆడవాళ్లు మాత్రం రోడ్డెక్కి పోలీస్స్టేషన్ల చుట్టూ తిరుగాలా అనేది ఆలోచించాలన్నారు. దుద్దిల్ల కుటుంబం గురించి అర్థం చేసుకున్న కనుకనే ఈనాడు తాను ఎమ్మెల్యే అయ్యానని, ఈ సమాజం అర్థం చేసుకోవాలనే తపన పడుతున్నానని అన్నారు. ఊసరవెల్లి కంటే ఎక్కువ దుద్దిళ్ల శ్రీధర్ అనేది ప్రతి ఒక్కరు అర్థం చేసుకుంటేనే బాగుపడుతారని ఆయన హితవు పలికారు. అధికారంలో లేనప్పుడు ఓ ఐపీఎస్ అధికారిని అవమానపర్చిన దుర్మార్గుడు దుద్దిళ్ల శ్రీధర్ అని ఆయన వివరించారు. ఓటు వేసే యంత్రాలుగానే ప్రజలను చూస్తారని, ప్రేమ అభిమానం ఉండదన్నారు. అధికారంలోకి వచ్చి నేటికి 24 నెలలు గడిచిపోయిందని ఇప్పటి వరకు 24మందికి ఉద్యోగాలో ఉపాధి అవకాశాలో కల్పించాడా లేక ఓ పరిశ్రమనైనా తీసుకువచ్చాడని ఆలోచన చేయాల్సిన అవసరం ఉందన్నారు. దుద్దిల్ల శ్రీధర్ చెప్పితే అక్రమ కేసులు పెట్టే పోలీసుల్లో మార్పు రావాలని, మారని ప్రతి పోలీస్ పేరును పింక్ బుక్లో రాసుకుంటున్నామని అన్నారు. రాజ్యాంగం అనుసరించి ఉద్యోగాలు వచ్చాయని పోలీసులు గమనించాలని శేఖర్రెడ్డిని మూడు రోజులు జైల్లో పెడితే ఎం వచ్చిందని ప్రశ్నించారు. అక్రమకేసులు పెడితే భయపడేది లేదని, ఎన్ని కేసులు పెట్టినా వెనక్కి తగ్గమని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జ్ జోడు శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ బాసాని రవి, కూడుదుల రాజబాబు, రమణ, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# చిరకాల స్వప్నంగా సాకారం దిశగా

# వర్ధన్నపేట 100 పడకల ఆసుపత్రి



**వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుకు కృతాజ్ఞతలు**

వర్ధన్నపేట డిసెంబర్ 4 మేజర్ న్యూస్ సూర్య : వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్ర చిరకాల స్వప్నం సాకారం దిశగా వర్ధన్నపేట 100 పడకల ఆసుపత్రివర్ధన్నపేట పట్టణంలో ఆసుపత్రి నిర్మాణానికి సనుకులంగా స్పందించడంతో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మానవతదృక్పదం పట్ల ఆసుపత్రి సాధన సమితి హర్మం వ్యక్తం చేశారు. గురువారం వర్ధన్నపేట భారతీయ నాటక కళ సమితి ఆవరణంలో 100 పడకల ఆసుపత్రి సాధన సమితి ప్రత్యేకంగా సమావేశం ఎమ్మెల్యేకు కృతాజ్ఞాతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొత్తకాలంగా 100పడకల ఆసుపత్రి నిర్మాణంపై అనిశ్చితి నెలకొంది. పట్టణ కేంద్రానికి దూరంగా అనువైన ప్రాంతంలో కాకుండా వేరే చోట నిర్మిస్తున్నారు. అని ఉహగాణాలు చేలరేగడంతో స్థానిక ప్రజలు వివిధ సంఘాల నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. వర్ధన్నపేటతో పాటు చుట్టుపక్కల మండలాల ప్రజలకు సులభంగా అందుబాటులో ఉండే విధంగా పట్టణ కేంద్రంలోనే ఆసుపత్రి నిర్మించాలని సాధన సమితి పట్టుబట్టింది. ఈ నేపథ్యంలో స్థానిక ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సమస్యపై దృష్టి సారించి ఆసుపత్రిని పట్టణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా వర్ధన్నపే పట్టణ కేంద్రంలోనే నిర్మిస్తామని సానుకూలం వ్యక్తం చేసినట్లు సాధన సమితి సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గాడిపల్లి రాజేశ్వర్రావు, సిలువేరు కుమారస్వామి, కొండేటి సత్యం, తుమ్మల యాకయ్య, మార్త సారంగపాణి, ఎండి అన్వర్, కంజర్ల రవి, మైప వీరేం దర్, కొండేటి సుధాకర్, సత్యం, మల్లెపాక అనిల్, వడ్లకొండ రవీందర్, ఆరెల్లి నాగర్జున, అజం, కృష్ణ, దుబాని హరిప్రసాద్, మేకల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికలు సజావుగా నిర్వహించాలి

**వర్ధన్నపేట ఎంపిడివో వెంకటరమణ**

వర్ధన్నపేట డిసెంబర్ 4 మేజర్ న్యూస్ సూర్య : గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంతమైన వాతవారణంలో సజావుగానిర్వహించాలని వర్ధన్నపేట ఎంపిడివో వెంకటరమణ సూచించారు. గురువారం మండల పరిషత్ కార్యాలయ సమావేశపు హాలు ఎన్నికల సిబ్బంది స్టేజ్-2 సిబ్బందికి ఒక రోజు శిక్షణ కార్యాక్రమం ఏర్పాటు చేశారు.. ఈ సందరంగా శిక్షణ అధికారులు తాటిపాముల రమేష్, నిమ్మ మనుజేందర్రెడ్డిలు సిబ్బందికి ఎన్నికల నిర్వహణపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపిడివో వెంకటరమణ మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికలలో ఎలాంటి అవకతవకలకు జరగకుండ ఎలక్షన్ సిబ్బంది నిబందనల మేరకు విధులు నిర్వహించాలని కోరారు. ఎలంటి ఇబ్బంది లేకుండ చూడాలన్నారు.

## జిపిఓ అసోసియేషన్ మండల కమిటీ ఎన్నిక



మల్హార్, డిసెంబర్ 04 మేజర్ న్యూస్ సూర్య : మండల గ్రామ పాలన అధికారుల మల్హార్ రావు మండల కమిటీ ఎన్నికను జిల్లా అధ్యక్షులు బందెల జితేందర్, కొండ్ర జితేందర్ ఆదేశాల మేరకు గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిపిఓ మండల అధ్యక్షులు గా రాసురి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా మేడిపల్లి రాజు, జనరల్ సెక్రటరీ జనరల్ సెక్రటరీ గా గొట్టం నరేష్,కోశాధికారి గా సంపత్ ప్రచార కార్యదర్శి గా మేడిపల్లి రాజేందర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ కె రవి కుమార్ హజరై మాట్లాడారు. గ్రామ పాలన అధికారులు రైతులకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ తో పాటు జూనియర్ అసిస్టెంట్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# బిజెపితోనే గ్రామాల అభివృద్ధి



## కడారి గూడెం గ్రామంలో పంచాయితీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యేలు

వర్ధన్నపేట డిసెంబర్ 4 మేజర్ న్యూస్ సూర్య: పంచాయతీ ఎన్నికల ప్రచారం సందర్భంగా కడారి గూడెం గ్రామంలో మాజీ ఎమ్మెల్యేలు వన్నాల శ్రీరాములు. డాక్టర్ టి రాజేశ్వరరావు. కొండేటి శ్రీధర్ లు ప్రచారంలో పాల్గొని భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కుందూరు లలిత మహేందర్ రెడ్డి ని గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. లలిత మహేందర్ రెడ్డి సర్పంచ్ గెలవడం ద్వారా కేంద్ర ప్రభుత్వం ద్వారా అధిక నిధులను తీసుకోకు వచ్చి గ్రామ అభివృద్ధికి తోడ్పడు తారని గ్రామ పంచాయతీలకు అత్యధికంగా నిధులు ఇస్తున్నది కేంద్రమే కాబట్టి భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం కేంద్రంలో ఉంది కాబట్టి లలిత మహేందర్ రెడ్డిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చలేక ప్రజలను మోసం చేసిందని ఇప్పటికైనా ప్రజలు దాన్ని గమనించి భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించాలని వారు ఓటరు మహాశయులకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చలేక నిద్రపోతుందని అందుకే వాళ్ళ కళ్ళు తెరిపించడానికి సమస్యలపై పోరాడుతున్న భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను ముఖ్యంగా కడారి గూడెం గ్రామంలోని దేవాదుల నీటి కోసం అనునిత్యం రాష్ట్ర ప్రభుత్వంపై పోరాడుతున్న



లలితా మహేందర్ రెడ్డిని గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మండల ఎన్నికల ఇన్చార్జి జలగం రంజిత్. జిల్లా కార్యదర్శి జడ సతీష్. మాజీ మండల అధ్యక్షులు ఎన్నికల మండల కన్వీనర్ రాయపురం కుమారస్వామి. జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి పింగిలి సంపత్ రెడ్డి. వార్డు మెంబర్ అభ్యర్థులు కన్జర్ల స్రవంతి. కన్జర్ల లక్ష్మి. పింగళి లావణ్య మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# హత్యాయత్నం కేసులో ముద్దాయికి ఐదు సంవత్సరాల జైలుశిక్ష



మహా ముత్తారం డిసెంబర్ 4 మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తార మండలంలోని యమన్ పల్లి గ్రామానికి చెందిన అట్టెం దేవిక తండ్రి కనకయ్య అనునామే ఇచ్చిన ఫిర్యాదు మేరకు తన అన్న ఆయన అట్టెం దేవేందర్ వయసు 21 సంవత్సరాలు అనునతడిని డోంగ్రి వంశీ తండ్రి వెంకటస్వామి కులం ఎస్సీ నేతకాని నివాసం కాటారం వృత్తి వెల్డింగ్ షాప్ అనే అతను వెల్డింగ్ షాప్ వద్ద జరిగిన చిన్న గొడవకు డోంగ్రి వంశీ తన అన్న అయిన దేవేందర్ ను ఇనుపరాడుతో కొట్టి చంపే ప్రయత్నం చేయగా దేవేందర్ కు బలమైన రక్త గాయాలు అయినవి ఇట్టి విషయమై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా అప్పుడు అడవి ముత్తారం ఎస్ఐ గా ఉన్న సిహెచ్ శ్రీనివాస్ కేసు నమోదు చేసి దర్యాప్తు అనంతరము కోర్టు నందు అత్యాయత్నం నేరం కింద చార్ట్ సీటు దాఖలు చేయగా ప్రభుత్వం తరపున ఎం.డి రఫిక్ అడిషనల్ పి పి గారు తన వాదనలు వినిపించగా సాక్షాధారాలను పరిశీలించిన అసిస్టెంట్ సెషన్ జడ్జ్ ఏ నాగరాజు గారు ఈరోజు ముద్దాయి అయినా డోంగ్రి వంశీ కి ఐదు సంవత్సరముల జైలు శిక్ష మరియు ఐదువేల రూపాయల జరిమానా విధించడంతో అట్టి ముద్దాయిని చర్లపల్లి జైలుకి తరలించడం జరిగినది ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు అయినా శ్రీ సిరిశెట్టి సంకీర్త్ ఐపీఎస్ ముద్దాయికి శిక్ష పడడంలో ప్రతిభ కనబరిచిన అధికారులందరినీ ప్రత్యేకంగా అభినందించారు మహా ఉత్తరం ఎస్ఐ మహేందర్ కుమార్ తెలిపారు.

# రెండవ రోజు కొనసాగిన నామినేషన్ల జోరు







మల్హర్,డిసెంబర్ 04 మేజర్ న్యూస్ సూర్య : స్థానిక ఎన్నికల్లో భాగంగా మండలంలో మూడవ విడత నామినేషన్లు రెండవ రోజు జోరుగా కొనసాగాయి. తాడిచెర్ల,పెద్దతూండ్ల,వళ్లెంకుంట,కొయ్యూర్, ఆన్సాన్ పల్లి క్లస్టర్లలో మొత్తం సర్పంచ్ లుగా 45, వార్డు సభ్యులుగా 60 నామినేషన్ దాఖలాలు చేశారు. నామినేషన్ దాఖలాలు చేసిన వారిలో తాడిచెర్ల సర్పంచ్ గా బండి స్వామి, రావుల కల్పన-మొగిలి,పెద్దతూండ్ల గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బండారి నర్సింగరావు, మల్లారం సర్పంచ్ అభ్యర్థిగా సుంకు రాము,తాడిచెర్ల 1వ వార్డు సభ్యులుగా బొబ్బిలి అనూష కిరణ్, 5వ వార్డు సభ్యుడు గా సుంకరి వేదవ్యాస్, 13వ వార్డు సభ్యుడిగా ఇందారపు చెంద్రయ్య తోపాటు పలువురు నామినేషన్లు వేశారు. మొత్తంగా రెండవ రోజు పదిహేను పంచాయతీల్లో సర్పంచు పదవికి 56 వార్డు మెంబర్లు గా 141 నామినేషన్లు దాఖలు చేసినట్లు ఎంపిడిఓ క్రాంతి కుమార్ వెల్లడించారు.

# ఆదరించి ఆశీర్వదించండి

**అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తాం**

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**సహకారంతో ముందుకు వెళ్తాం**

**గణపురం కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్**

**అభ్యర్థిని కట్కూరి రాధిక శ్రీనివాస్**

**మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం**



గణపురం రూరల్ డిసెంబర్ 04 మేజర్ న్యూస్ సూర్య: ఆదరించి ఆశీర్వదిస్తే గణపురం మేజర్ గ్రామపంచాయతీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిని కట్కూరి రాధిక శ్రీనివాస్ అన్నారు. గురువారం గణపురం మండల కేంద్రంలో స్థానిక నాయకులతో కలిసి రాధిక శ్రీనివాస్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గణపురం మేజర్ గ్రామపంచాయతీలో చేపట్టే అభివృద్ధి పనులను వివరిస్తూ ఓటు వేయమని ఓటర్లను అభ్యర్థించారు. సర్పంచ్ గా గెలిపిస్తే భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆశీస్సులతో ముందుకు వెళ్తామని ఓటర్లకు హామీ ఇచ్చారు. పంచాయతీ ఎన్నికల్లో గెలిపించి గ్రామ సర్పంచ్ గా





తనకు అవకాశం ఇవ్వాలని గ్రామ పంచాయతీ ఓటర్లకు కటుకూరి రాధిక శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.అన్ని వర్గాల ప్రజలను కలుపుకుపోయి అభివృద్ధి వైపు అడుగులు వేస్తూ ముందుకు వెళ్తామన్నారు.







# నామినేషన్ సెంటర్లను పరిశీలించిన ఎస్పీ



మహా ముత్తారం డిసెంబర్ 4మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలంలోని నామినేషన్ సెంటర్లను గురువారం జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఐపీఎస్ పరిశీలించారు సందర్భంగా నామినేషన్ సెంటర్ల వద్ద ఉన్న నామినేషన్ వేసే అభ్యర్థులతో మాట్లాడుతూ అందరూ ఎన్నికల నియమావళిని పాటించాలని ఎన్నికల్లో ఎటువంటి అవంతరాలు లేకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరగడానికి అం దరూ సహకరించాలని తెలియజేశారు మరియు బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బందికి తగు సూచనలు చేసి సిబ్బంది అందరూ అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఈ సందర్భంగా సూచించారు.

ఇట్టి పర్యటనలో కాటారం డిఎస్పి సూర్యనారాయణ కాటారం సీఐ నాగార్జున రావు అడవి ముత్తారం ఎస్ఐ మహేందర్ కుమార్ మరియు వారి సిబ్బంది పాల్గొన్నారు.



# మృతురాలి కుటుంబానికి పరామర్శ

మల్హర్, డిసెంబర్ 04 మేజర్ న్యూస్ సూర్య :మండలంలోని పెద్దతూండ్ల గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు జక్కుల వెంకటస్వామి యాదవ్ తల్లీ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగ గురువారం మొదటి వర్ధంతి కార్యక్రమం సందర్భంగా మృతురాలి కుటుంబాన్ని తాడిచెర్ల పిఏసిఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య,మాజీ ఎంపిపి చింతలపల్లి మలహల్ రావు పరమార్శించి మృతురాలి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాళేశ్వరం దేవస్థాన డైరెక్టర్ బండారి నర్సింగరావు, కాంగ్రెస్ నాయకులు అడ్వాల మహేష్,రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల జీవితాలలో వెలుగులు నింపుదాం

## మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి





కేసముద్రం,డిసెంబర్ 4, మేజర్ న్యూస్ (సూర్య): మనమందరం కలిసికట్టుగా పనిచేస్తూ దివ్యాంగుల జీవితాలలో వెలుగు నింపుదాం అని కేసముద్రం మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి అన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని జిల్లా విద్యాశాఖ ఆదేశాల మేరకు గురువారం కేసముద్రం మండల విద్యా వనరుల కేంద్రం ఆధ్వర్యంలో కేసముద్రం స్టేషన్ ప్రాథమిక పాఠశాల కేసముద్రం నందు దివ్యాంగ విద్యార్థులకు వివిధ రకాల క్రీడలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి మాట్లాడుతూ..... దివ్యాంగులు అంటే దేవుడు ఇచ్చిన ప్రత్యేకమైన ప్రతిభలు దివ్య శక్తులు కలవారు అని, దివ్యాంగులను సానుభూతితో కాకుండా గౌరవంతో చూడాలని అన్నారు. అలాగే ప్రత్యేక అవసరాలు గల పిల్లలు ప్రభుత్వ పాఠశాలలో తమ పేరు నమోదు చేసుకోవడం ద్వారా ఎస్కార్ట్ అలవెన్స్, ట్రాన్స్ పోర్ట్ అలవెన్స్,రీడర్ అలవెన్స్,గర్ల్స్ స్టైపండ్ తదితర అలవెన్సులు ప్రభుత్వం అందుతాయని తెలిపారు. ఇంకా ఏమైనా పిల్లల పట్ల సందేహాలు ఉంటే మండల ఐఆర్పి ఉపేందర్ ను, స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ కపిల్ ను సంప్రదించాలని ఎంఈఓ కాలేరు యాదగిరి అన్నారు. అనంతరం మండల ఐఈఆర్టీ ఉపేందర్ మాట్లాడుతూ... దివ్యాంగులకు అవకాశాలు ఇవ్వడం వల్ల ప్రతి ఒక్కరూ ప్రతిభావంతులుగా తయారవుతారని, మండలంలో అందించే ప్రత్యేక క్యాంపులను, అలిన్కో క్యాంపులను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇటీవల అలింకో క్యాంపు ద్వారా 12 మంది దివ్యాంగ విద్యార్థులకు ఉచిత ఉపకరణాలు పంపిణీ చేశామని,అలాగే మరో 10 మంది విద్యార్థులకు రాబోయే క్యాంపు ద్వారా ఉప కరణాలు అందించబడ తాయని తెలిపారు. స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ కపిల్ రెడ్డి మాట్లాడుతూ... ప్రత్యేక అవసరాల పిల్లలకు విద్యాశాఖ నుంచి వచ్చే సదుపాయాలతో పాటు, దివ్యాంగుల సంక్షేమ శాఖ ద్వారా వచ్చే సదుపాయాలను అందిపుచ్చుకోవాలని, నిరామయ హెల్త్ కార్డులను పొందాలని,వారి వైకల్యాలను తగ్గించడానికి ఉచిత శస్త్ర చికిత్స క్యాంపులను సద్విని యోగం చేసుకోవాలని ఆయన దివ్యాంగుల తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి తో పాటు కేసముద్రం ప్రాథమిక పాఠశాల హెచ్ఎం దేవ్ సింగ్, చైతన్య నగర్ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం రమేష్, ఎంఐఎస్ కోఆర్డినేటర్ షేక్ ఖాదర్, సీఆర్పీలు నేరెళ్ళ పద్మ,సుల్తానా,నాగమణి, స్వాతి,రవి,మెసెంజర్ బానోతు బిక్షపతి,పాఠశాల ఉపాధ్యాయులు, దివ్యాంగ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సివిల్ సప్లై హమాలీ కార్మికుల రేట్లు పెంచాలి



కేసముద్రం,డిసెంబర్ 4, మేజర్ న్యూస్ (సూర్య): సివిల్ సప్లై హమాలీ కార్మికుల రేట్లు పెంచాలని ఏఐటియుసి మండల కార్యదర్శి మంద భాస్కర్ డిమాండ్ చేశారు. గురువారం కేసముద్రం మున్సిపాలిటీ లోని ఎంఎల్ఎస్ పాయింట్ వద్ద ఏఐటీయూసీ అనుబంధ సివిల్ సప్లై హమాలీ వర్కర్స్ యూనియన్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మంద భాస్కర్ మాట్లాడుతూ ప్రభుత్వానికి,ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ నిత్యవసర సరుకులను సకాలంలో హమాలి కార్మికులు చేరవేస్తున్నారని అన్నారు. పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలకు అనుకూలంగా ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి హమాలి రేట్లు పెరుగనున్నాయని అన్నారు. ప్రభుత్వం,పౌర సరఫరా సంస్థ అధికారుల తో జరిగిన ఒప్పందం డిసెంబర్ 25వ తేదీతో ముగుస్తుందని అన్నారు. ప్రభుత్వం చొరవచూపి గతంలో మాదిరిగా జాప్యం చేయకుండా ఎగుమతి దిగుమతికి రూ.45 ఇవ్వాలని అన్నారు. నూతన గోదాములు నిర్మించి, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, బోనస్ పెంచాలని డిమాండ్ మంద భాస్కర్ చేశారు. ఈ కార్యక్రమంలో హమాలీ యూనియన్ అధ్యక్షుడు వడ్డే బోయిన లక్ష్మీ నరసయ్య, మంచాల శ్రీను,నగేష్,తాటికాయల యాకయ్య,బొంత రాజు, సాయి, గణేష్, నరేష్, రవి,బద్రు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్ లోనే సరుకులు కొనుగోలు చేయాలి

**- ఏఐసీటియు జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న**

**- వినతి పత్రం అందజేత**

కేసముద్రం,డిసెంబర్ 4, మేజర్ న్యూస్ (సూర్య): వ్యాపారస్తులు కేసముద్రం వ్యవసాయ మార్కెట్లోనే సరుకులు కొనుగోళ్లు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ ఏఐసీటీ యు జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న ఆధ్వర్యంలో గురువారం మార్కెట్ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి అమరలింగేశ్వర రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కంచ వెంకన్న మాట్లాడుతూ.. హమాలీలు,బండి హమాలీలు, దడువాయిలు వ్యవసాయ మార్కెట్ మీద ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నా రని,ఐతే వ్యాపారస్తులు వే బ్రిడ్జిల ద్వారా టన్నుల కొద్దిగా సరుకులు కొనుగోలు చేయడం, వాటికి స్థానికేతర కార్మికుల ను నియమించుకొని పనులు చేయించుకుంటు న్నారని, దీని ఫలితంగా వ్యవసాయ మార్కెట్ కు రావలసిన సరుకులు రాకపోవడంతో కార్మికులు ఉపాధి కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా స్థానికేతర కార్మికులను నియమించు కొని స్థానిక కార్మికులను క్రమేణ వెల్లగొట్టుచున్నా రని,స్థానిక కార్మికులు వలస కార్మికులుగా మారిపోవుచున్నారని ఆయన అన్నారు. ఇప్పటికైనా వే బ్రిడ్జిల ద్వారా కొనుగోలు చేసే పద్ధతిని నియంత్రించాలని వ్యవసాయ మార్కెట్ ను కాపాడుకోవాలని,వ్యవసాయ మార్కెట్లోనే క్రయ విక్రయాలు జరిగే విధంగా చర్యలు చేపట్టాలని, సరుకులు మార్కెట్లో కొనుగోలు చేయకపోతే వ్యవసాయ మార్కెట్ ను కాపాడుకోవడంలో భాగంగా ఆందోళనలు చేపడతామని కంచ వెంకన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐసిటియు జిల్లా కోశాధికారి బొల్లోజు రామ్మోహన చారి,వేల్పుల వెంకన్న,రమణ బోయిన సురేష్, బోడ వీరన్న నాయక్,సామ శ్రీనివాస రెడ్డి,గుగులోతు రాజు, గుగులోతు లక్ష్మణ్,లీనేరడ వీరస్వామి, సాంబ, లకావతు రవి పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ ఆదేశాలను ఉల్లంఘిస్తే సస్పెండ్ చేస్తాం

**- మండల పార్టీ అధ్యక్షుడు బట్టు నాయక్**





దంతాలపల్లి,డిసెంబర్ 4 మేజర్ న్యూస్ (సూర్య): ఈనెల 14న జరిగే సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గుగులోత్ బట్టు నాయక్ కోరారు. గురువారం దంతాలపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆదేశాలకు వ్యతిరేకంగా ఎవరు నామినేషన్ వేసిన, పార్టీకి వ్యతిరేకంగా పని చేసిన సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే రామచంద్రనాయక్ మండల శాఖ ఆదేశాలకు వ్యతిరేకంగా నామినేషన్ వేసిన వారికి నామినేషన్ల ఉపసంహరణ గడువు వరకు ఉపసంహరించుకొని పార్టీ బలపరిచిన అభ్యర్థి గెలుపు కొరకు కృషి చేయాలన్నారు. జిల్లా,మండల,గ్రామస్థాయి నాయకులు ఎవరైనా పార్టీ ఆదేశాలను ఉల్లంఘిస్తే క్రమశిక్షణ చర్యలకు గురవుతారని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ క్రైమ్ - గోల్డెన్ అవర్ పై అవగాహన కార్యక్రమం

## - ముఖ్య అతిథిగా డిసిపి రాజమహేంద్ర నాయక్

కొడకండ్ల డిసెంబర్ 4 మేజర్ న్యూస్ (సూర్య) స్థానిక తెలంగాణ రాష్ట్ర గురుకుల పాఠశాల మరియు కళాశాల (బాలికలు) కొడకండ్ల, నిలయంలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం పోలీసు శాఖ వారిచే నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గురువారం విచ్చేసిన డిసిపి రాజమహేంద్ర నాయక్ విద్యార్థినులను ఉద్దేశించి ఆన్లైన్ మోసాలు జరిగిన వెంటనే 1930 ను సంప్రదించాలని సూచించారు. ఏదైనా ఇబ్బంది జరిగిన మొదటి గంటలోపే సమాచారం ఇచ్చినట్లయితే సమస్య పరిష్కారం సులభతరం అవుతుందని అందుకే మొదటి గంట సమయాన్ని గోల్డెన్ అవర్ గా పిలుస్తారని తెలిపారు. ఏసిపి నరసయ్య మాట్లాడుతూ విద్యార్థినులు తాము నేర్చుకున్న ఈ విషయాలన్నిటినీ తమ తల్లిదండ్రులకు బంధువులకు చేరవేసి ఏ ఒక్కరు కూడా ఆన్లైన్ మోసాలకు గురి కావద్దని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినులకు నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐ జానకిరామ్ రెడ్డి, స్థానిక ఎస్సై రాజు, ప్రిన్సిపల్ తమ్మిదిలీప్‌కుమార్‌ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.






# ఇసంపెల్లి సంగీత ను అత్యధిక మెజారిటీతో గెలిపించండి



## - సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు నాగయ్య

నెల్లికుదురు డిసెంబర్ 4 మేజర్ న్యూస్(సూర్య) సిపిఎం బలపరిచినమునిగల వీడు సర్పంచ్ అభ్యర్థి సంగీత వార్డు మెంబర్లనుఅత్యధిక మెజారిటీతో గెలిపించాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు నాగయ్య అన్నారు. గురువారం మండలంలోని మునిగలవీడు గ్రామంలోసిపిఎం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా కేంద్ర కమిటీ సభ్యులు నాగయ్య హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మెడలోంచి వ్యవసాయ కార్మికులకు ఉపాధి హామీచట్టాన్ని, గిరిజనులకుగిరిజనేతరులకుఆటవికుల చట్టాన్ని రైట్ ఇన్ఫర్మేషన్ చట్టాన్నితేవడంలో కమ్యూనిస్టులు ప్రముఖ పాత్రపోషించారని అన్నారు. ప్రజలసమస్యల పరిష్కారానికి ఎర్రజెండా పరిష్కారమని, అందుకని సిపిఎం బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి సంగీతను వార్డు మెంబర్లను గెలిపించాలని అన్నారు. కార్పొరేట్ సంస్థలకుఅనుకూలంగా స్పందించినంతగా, పేద ప్రజల స్థితిగతులపై స్పందించకపోవడం విచారకరమని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలోసిపిఎంమండల కార్యదర్శి సైదులు, నాయకులు సత్యం, సత్యనారాయణ,మచ్చ వెంకన్న, ఎస్కే యాకూబ్,బోడ ముంగ్య,భూక్య బిక్షపతి, పాయలి వెంకన్న పాల్గొన్నారు.

# రెండు గ్రామపంచాయతీలు ఏకగ్రీవం

- రెడ్యాల కాంగ్రెస్ బలపరిచిన ఐలబోయిన లక్ష్మి
- సికింద్రాబాద్ తండ బిఆర్ ఎస్ బలపరిచిన నూనవత్ ఇస్తారి
- ఫలించిన వెన్నం, కేఎస్ ఎన్ రెడ్డి వ్యూహం







మహబూబాబాద్ డిసెంబర్04 మేజర్ న్యూస్ (సూర్య) : తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న సర్పంచ్ ఎన్నికలలో భాగంగా మహబూబాబాద్ మండలంలోని సికింద్రాబాద్ తండా,రెడ్యాల గ్రామ ప్రజలు, కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకుల సమన్వయంతో రెండు గ్రామ పంచాయితీ సర్పంచ్ లను,వార్డు సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రెడ్యాల గ్రామంలో కాంగ్రెస్ బలపరిచిన, సంవిధాన్ బచావో సభ్యులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వెన్నం శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో 10 వార్డుల సభ్యులను, సర్పంచ్ స్థానాన్ని ఏకగ్రీవం చేశారు. సికింద్రాబాద్ తండ లో బిఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు కేఎస్ ఎన్ రెడ్డి,బిఆర్ ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి నూనవత్ ఇస్తారి, 8వార్డులను ఏకగ్రీవం చేశారు. ఈ సందర్భంగా నూతన సర్పంచులుగా ఏకగ్రీవమైన ఐయిలబోయిన లక్ష్మి, నూనావత్ ఇస్తారి మాట్లాడుతూ తమ రెండు గ్రామాల ఏకగ్రీవాలకు కృషిచేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు వెన్నం శ్రీకాంత్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేఎస్ఎన్ రెడ్డి, ప్రజలకు,పార్టీ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఫలించిన వెన్నం.. కేఎస్ఎన్ రెడ్డి వ్యూహాలు ఆ ఇద్దరి పార్టీలు వేరైనప్పటికీ తమ ఉమ్మడి గ్రామాల అభివృద్ధికి కోసం ఆ ఇద్దరు నాయకులు ఒకటై రెండు గ్రామపంచాయతీ సర్పంచ్ లను ,వార్డు సభ్యులను ఏకగ్రీవం చేసే వ్యూహాలు ఫలించింది.

# చెరువు ముందు తండాలో బిఆర్ఎస్‌కు భారీ ఎదురుదెబ్బ

## - ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సమక్షంలో 100 మంది కాంగ్రెస్‌లో చేరిక

కొడకండ్ల,డిసెంబర్ 4 మేజర్ న్యూస్ (సూర్య) కొడకండ్ల మండలం చెరువు ముందు తండాలో స్థానిక ఎన్నికల వేళ రాజకీయ పరిస్థితులు వేగంగా మారుతున్నాయి. గ్రామానికి చెందిన 100 మంది బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు గురువారం ఆ పార్టీకి రాజీనామా చేసి, అధికారికంగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. చేరిక కార్యక్రమం పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సమక్షంలో జరిగింది. ఈ సందర్భంగా కొత్తగా చేరిన కార్యకర్తలకు ఎమ్మెల్యే కాంగ్రెస్ కండువాలు కప్పి స్వాగతం పలికారు. కొత్తగా చేరిన కార్యకర్తలు మాట్లాడుతూ.. గ్రామంలో అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, యువత కోసం అవకాశాల కల్పనలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కృషి తమను ఆకట్టుకుందని, అందుకే బిఆర్ఎస్‌ను విడిచి కాంగ్రెస్ వైపు వస్తున్నామని వెల్లడించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. చెరువు ముందు తండా నుంచి 100 మంది కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరడం ఎంతో ఆనందంగా ఉంది. గ్రామ అభివృద్ధి కోసం కట్టుబడి పనిచేస్తాం. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై విశ్వాసం పెంచుకోవడం ఇదే నిదర్శనం అని అన్నారు. చెరువు ముందు తండా గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని చెప్పారు. చెరువు ముందు తండాలో జరిగిన ఈ చేరికలతో కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. స్థానిక ఎన్నికల దిశలో ఇది కీలక మలుపుగా విశ్లేషిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కొడకండ్ల మండల పార్టీ అధ్యక్షులు సురేష్ నాయక్. గ్రామ పార్టీ అధ్యక్షుడు ధరావత్ రవి .ధరావత్ తుకారాం సర్పంచ్ అభ్యర్థి. యాది. నెహ్రూ. బాలు. నరేందర్. రాము .సోమన్న. ధరావత్ బాలు. ఉపేందర్. సుమన్ పాండు. సుధాకర్ .సుందర్ . విస్లావత్ శంకర్ .జిన్నా. రవి .పాప. వంకుడోత్ రమేష్ నాయక్ రవి .శ్రీను రెడ్డి .సురేష్ .వంకుడోత్ జిల్లా కృష్ణ వరుణ్ దేవిసింగ్ .ధరావత్ శంకర్ .ధరావత్ .చంద్రు. సంజలాల్. శ్రీను ముఖ్య నాయకులు,స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ఏ పార్టీతో బిజెపి పొత్తు లేదు

- బూటకపు ప్రచారాన్ని మండల బిజెపి ఖండిస్తుంది
- జిల్లా నాయకులు మండల నాయకులు ప్రత్యేక చొరవ తీసుకొని బిజెపి బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలి
- స్థానిక సంస్థల ఎన్నికల ఆత్మకూరు మండలం బిజెపి ఇంచార్జ్ డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్



ఆత్మకూరు డిసెంబర్ 04, మేజర్ న్యూస్ (సూర్య): ఆత్మకూర్ మండలంలోని బిజెపి జిల్లా నాయకులకు మండల పదాధికారులు శక్తి కేంద్ర ఇన్చార్జిలు బూత్ అధ్యక్షులు కార్యకర్తలు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో సర్పంచి వార్డ్ మెంబర్లు స్థానాలకు పోటీ చేయాల్సిందిగా స్థానిక ఎన్నికల ఆత్మకూరు మండలం ఇన్చార్జి డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ అన్నారు. ఆత్మకూరు మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ కొంతమంది నాయకులు బిజెపి బీఆర్ఎస్ పార్టీ మండలంలో అలయన్స్ అయిందని బూటకపు ప్రచారం చేస్తున్నారు బీజేపీ కి ప్రజలలో వస్తున్నటువంటి ఆదరణను చూసి తట్టుకోలేక అబద్ధం ప్రచారం చేస్తున్నారు అలాంటి ప్రచారాన్ని మండలంలో ఎవరు నమ్మవద్దని కోరుచున్నానన్నారు. మండలంలో అన్ని గ్రామాల్లో పోటీ చేయాల్సిందిగా జిల్లా నాయకులు మండల నాయకులు ప్రత్యేక చొరవ తీసుకొని బిజెపి అభ్యర్థుల గెలుపు కోసం పనిచేయాలని అన్నారు పెంచికలపేట సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసినటువంటి లిభారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థి వేల్పుగొండ శాంత రవి నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు సర్పంచ్ వార్డు సభ్యుల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని మండల బిజెపి శ్రేణులను కోరినారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి ,బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ గౌడ్ ,మాజీ జెడ్పిటిసి టింగిల్ కారి సత్యనారాయణ, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు సముద్రాల రవి ,మాజీ మండల అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం, బలవంతుల రాజు ,కొలగాని సుధాకర్, బోల్లికొండ వెంకటేశ్వర్లు, ఇలాసరపు రత్నాకర్, అల్లి మహేందర్ పాల్గొన్నారు

## గ్రామ పాలనా అధికారుల జిల్లా కమిటీ ఎన్నిక

### - ఏకగ్రీవంగా అధ్యక్ష, కార్యదర్శుల ఎంపిక





జనగామ టౌన్ డిసెంబర్ 4మేజర్ న్యూస్ సూర్య జనగామ జిల్లా కేంద్రంలోని తెలంగాణ గ్రామ పాలనా ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జనగామ జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా జగ్గం కృష్ణ, జిల్లా కార్యదర్శిగా బురక వెంకటేశ్వర్లు ఎంపికయ్యారు. ఉపాధ్యక్షులుగా కే.విజయ్ కుమార్, సంయుక్త కార్యదర్శులుగా కె. సూర్య ప్రకాష్, జి. అనూష, కోశాధికారిగా ఎలిశాల రాము, సాంస్కృతిక కార్యదర్శిగా వనలేశ్వర్ను నియమించారు. కార్యవర్గ సభ్యులుగా రాఘవ రెడ్డి, స్వప్న, సత్యనారాయణ, నజీర్, నాసు రాజు, ఎం. శ్రీనివాస్లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న గ్రామ పాలనా వ్యవస్థ ద్వారా ప్రజలకు మరింత చేరువగా ఉంటూ సేవలందించాలని తెలిపారు. క్షేత్ర స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకుగా వ్యవహరిస్తూ, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. విధుల్లో నిబద్ధతతో, సేవాభావంతో పనిచేయాలని గ్రామ పాలనా అధికారులను కోరారు. ఈ సమావేశంలో జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల బాధ్యులు, నాయకులు, రాష్ట్ర సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధి మా ధ్యేయం

### - కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థులు దైద సుమలత వెంకన్న, గూగులోతు మంగీలాల్



దంతాలపల్లి,డిసెంబర్ 4 మేజర్ న్యూస్ (సూర్య ): గ్రామాభివృద్ధి మా ధ్యేయమని రామవరం,దుబ్బతండ,మెగ్య తండ,రెక్య తండా గ్రామాల కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు దైద సుమలత వెంకన్న, గూగులోతు మంగీలాల్ అన్నారు. గురువారం వారు మాట్లాడుతూ అధికార కాంగ్రెస్ పార్టీ,ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్ర నాయక్ ఆశీ ర్వాదంతో సర్పంచ్ అభ్యర్థులుగా బరిలో దిగుతు న్నామని , గ్రామాల్లో ఇప్పటికే ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నా మని, రాబోవు రోజుల్లో అంతర్గత సీసీ రోడ్లు, ఇండ్లు లేనివారికి ఇందిరమ్మ ఇండ్లు, వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి అర్హులైన ఇంటికి తీసుకువచ్చి ఎమ్మెల్యే సహకారంతో గ్రామాలను అభివృద్ధి చేసి చూపిస్తామని, అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గ్రామ ప్రజలను, నాయకులను, కార్యకర్తలను కోరారు.



## సర్పంచ్ అభ్యర్థి బరిలో బీసీ సంక్షేమ సంఘం మండల మహిళా అధ్యక్షురాలు బండి విజయ



చెన్నారావుపేట డిసెంబర్ 4 మేజర్ న్యూస్ సూర్య చెన్నారావుపేట మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా బీసీ సంక్షేమ సంఘం చెన్నారావుపేట మండల మహిళా అధ్యక్షురాలు బండి విజయ నామినేషన్ వేయడం జరిగిందని బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్లను అమలు చేయకుండా మాట తప్పి రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ సర్పంచ్ ఎన్నికలు నిర్వహిస్తున్న క్రమంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలను తిప్పి కొట్టి బీసీ రిజర్వ్ స్థానాలతో పాటు జనరల్ స్థానాల్లో పోటీ చేస్తున్న బీసీ అభ్యర్థులను గెలిపించుకుని బీసీ వాదాన్ని వినిపించాలని అన్నారు. నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా బీసీ సర్పంచ్ అభ్యర్థులు వార్డు మెంబర్ అభ్యర్థులుగా పోటీ చేస్తున్నారని కావున వారిని గెలిపించుకునే బాధ్యత బీసీ కులాలుగా మనపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం చెన్నారావుపేట గ్రామ అధ్యక్షుడు తాళ్ళపెల్లి నర్సయ్య, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, కార్యదర్శి శీరంశెట్టి రాజేందర్, చెన్నారావుపేట బీసీ సంఘం నాయకులు బీసీ చాపర్తి రాజు, చిన్నపెల్లి బిక్షపతి, మర్రి రమేష్, మారపాక రమేష్ ముదిరాజ్, మద్దెల కొమురయ్య యాదవ్, రాయరాకుల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రాజన్ పల్లి సర్పంచ్ గా మంగమ్మ ఏకగ్రీవం



గూడూరు డిసెంబర్ 4 మేజర్ న్యూస్ (సూర్య): గూడూరు మండలంలోని రాజన్ పల్లి గ్రామంలో ఇటీవల స్థానిక సర్పంచ్ ఎన్నికలకు నామినేషన్లు వేయగ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన జాటోత్ మంగమ్మ ను ప్రధాన పార్టీలు బలపరిచి ఏకగ్రీవ సర్పంచ్ గా ఎన్నుకోవడం జరిగింది.వార్డు సభ్యులను కూడా చేరిసగం పంచుకోవడం ద్వారా ఉపసర్పంచ్ ధనసరి.రవి నియామకం కూడా పూర్తి అయింది. తనను ఏకగ్రీవంగా సర్పంచ్ గా ఎన్నుకున్నందుకు బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు, గ్రామస్తులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ గ్రామ పాలనలో ముందుండి నడిపిస్తారని గ్రామం ఏకగ్రీవం అవడంతో ప్రత్యేక నిధులు మంజూరు అవుతాయని వాటిని గ్రామ అభివృద్ధి కోసం కేటాయిస్తామని మంగమ్మ తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు రాజశేఖర్,మాజీ సర్పంచ్ చరణ్ సింగ్, జాటోతు రవి, తదితరులు పాల్గొన్నారు.

## వరిపెల్లి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

నెల్లికుదురు డిసెంబర్ 4 మేజర్ న్యూస్(సూర్య) మండలకేంద్రానికి చెందినబిఆర్ఎస్ నాయకులు వరిపెల్లి మురళితండ్రి వరిపెల్లి యాకయ్య ఇటీవలె గుండె పోటుతో మృతిచెందడంతో గురువారం మహబూ బాబాద్ మాజీ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్ వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా మీ కుటుంబానికి అండగా నిలుస్తుందని భరోసా కల్పించారు. వారి వెంట శ్రీరామగిరి పిఎసిఎస్ వైస్ చైర్మన్ బొజ్జ నాయక్, మండల పార్టీ అధ్యక్షులు పరిపాటి వెంకట్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి వెన్నకుల శ్రీను,పట్టణ అధ్యక్షులు ఆదిరెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి వరిపెల్లి వెంకటేష్, టాన్ సింగ్, వరిపల్లి మల్లయ్య, ఉప్పలయ్య, లక్ష్మయ్య, లింగయ్య, నరేష్ ఉన్నారు.



# ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా

## - బ్యాట్ గుర్తుకు ఓటేసి గెలిపించగలరు
## - కాంగ్రెస్ బలపరిచిన కల్లెం గ్రామ సర్పంచ్ అభ్యర్థి ఎలె నిర్మల, నర్సింహులు మూర్తి



లింగాలఘణపురం డిసెంబర్ 4 మేజర్ న్యూస్ (సూర్య) : లింగాలఘణపురం మండల కేంద్రలోని కల్లెం గ్రామ సమస్యల పరిష్కారం, అభివృద్ధి లక్ష్యమని సర్పంచ్ అభ్యర్థి ఎలే నిర్మల నర్సింహులు మూర్తి అన్నారు.ఓటర్లను ఉద్దేశించి మాట్లాడుతూ ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి, అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నందున కాంగ్రెస్ సర్పంచులు గెలిస్తే గ్రామాలు ఇంకా బాగుపడతాయని అన్నారు. రాష్ట్రంలో గత 2 సంవత్సరాలుగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటూ, ప్రజాపాలన పేరుతో ప్రజల ఇంటికే ప్రభుత్వ సేవలు చేరే విధంగా పథకాలను అమలు చేస్తోందని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో హైదరాబాదును మరియు తెలంగాణను దేశవ్యాప్తంగా ఒక మంచి స్థాయికి తీసుకెళ్లే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతుంది.గత 10 సంవత్సరాల బి ఆర్ ఎస్ పాలనలో సర్పంచుల ద్వారా పనులు చేయించి వారికి బిల్లులు ఇవ్వకుండా అనేక ఇబ్బందులకు గురిచేశారని అన్నారు. గత ప్రభుత్వం బకాయిలను కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లించిందని అన్నారు.రాష్ట్రంలో ఇప్పటి వరకు బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలు పాలించిన సమయంలో ఒక పేదవారికి కూడా స్వంత ఇల్లు అందేలా చేయలేకపోయిందని, కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో దాదాపు 4.5 లక్షల ఇళ్ల నిర్మాణానికి అనుమతి ఇచ్చి, పేదల జీవితాల్లో వెలుగులు నింపేలా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగంగా జరుగుతోందని తెలిపారు. అంతే కాకుండా సన్న బియ్యం, ఇందిరమ్మ ఇండ్లు తదితర సంక్షేమ పథకాల తో పేద వారికి కూడు గూడు కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది.ఆర్థికంగా బలహీనమైన రాష్ట్రాన్ని తిరిగి పటిష్టం చేస్తున్న ప్రభుత్వం రైతు రుణమాఫీ, వడ్లకు బోనస్, ఉద్యోగాల భర్తీ వంటి సంక్షేమ కార్యక్రమాలను వేగంగా అమలు చేస్తోందని చెప్పారు. బిఆర్ఎస్ ప్రభుత్వం నాసిరకం చీరలు పంచగా, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు నాణ్యమైన ఇందిరమ్మ చీరలు అందజేస్తోందని ఎలే నిర్మల నర్సింహులు మూర్తి అన్నారు.

# గ్రామస్తులు సహకారం అందిస్తే మీ అభివృద్ధికి బాధ్యత వహిస్తా

## - బిజెపి సర్పంచ్ అభ్యర్థిరొయ్యల కళ్యాణి చంటి
## - ఉంగరం గుర్తుకు ఓటువేసి అభివృద్ధిని ప్రోత్సహించాలి



నెల్లికుదురు డిసెంబర్4 మేజర్ న్యూస్ (సూర్య) రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా మండలంలోని శ్రీరామగిరి గ్రామంలో భారతీయ జనతా పార్టీబలపరిచిన సర్పంచ్ అభ్యర్థి రొయ్యల కళ్యాణి చంటి గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామస్తులుతనవిజయానికి సహకారం అందిస్తే,గ్రామ అభివృద్ధికి తాను బాధ్యత వహిస్తానని భరోసా కల్పిస్తున్నారు.గ్రామం నుండి సర్పంచ్ స్థానానికి వివిధ పార్టీల నుండి మగవారితో సహా పోటాపోటీగా చదువుకున్న వ్యక్తిగా కళ్యాణిఎన్నికల బరిలో నిలిచింది.చదువుకున్న వ్యక్తిగా గ్రామఅభివృద్ధి చేయడానిక ి గ్రామస్తులు తనకు సహకారం అందించాలని కోరారు.భారతీయజనతా పార్టీఎస్టీ కమిషన్ మెంబర్ జాటోతుహుస్సేన్ నాయక్ సహకారంతో గ్రామఅభివృద్ధికి తానుముందంజలో ఉండి నడిపిస్తానని, ప్రజలు తనకు సహకరించి ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

# బీఆర్ఎస్ మాజీ ఎంపీటీసీ బీజేపిలో చేరిక



పాలకుర్తి డిసెంబర్ 04 మేజర్ న్యూస్ (సూర్య) : ప్రధాని నరేంద్ర మోడీ, భారతీయ జనతా పార్టీ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీ ఆర్ ఎస్ బమ్మెర మాజీ ఎంపీటీసీ సభ్యులు దేవసాని కృపాకర్ , ఆ పార్టీ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు రాపోలు గట్టయ్య తో పాటు ఈరవెన్ను నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు హమాలీ యూనియన్ అధ్యక్షులు యట రాజు,రాపోలు సోమిరెడ్డిలు భాజపా మండల అధ్యక్షులు మారం రవికుమార్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామ్మోహన్ రెడ్డి,జిల్లా నాయకులు దొంగరి మహేందర్ సమక్షం లో భారతీయ జనతా పార్టీలో చేరారు ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన మాజీ శాసన సభ్యులు భేతి సుభాష్ రెడ్డి మాట్లాడుతూ మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ ఫలాలు ప్రతీ నిరుపేదలకు చేరడం గర్వనీయమని,అంత్యోదయ లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం పని చేస్తుందని ,హిందూ మతాన్ని దేవతలను,కించపరిచే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడటం సిగ్గు చేటు అని,తెలంగాణలో ముఖ్యమంత్రి నీ గద్దె దించే రోజులు దగ్గరలోనే ఉన్నాయి అన్నారు.ఈ కార్యక్రమంలో శశిధర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్ జిల్లా కార్యదర్శి దుంపల సంపత్, కమ్మగాని శ్రీకాంత్, కడుదుల నిరంజన్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పెనుగొండ సోమేశ్వర్, మండల ఉపాధ్యక్షులు పబ్బ సంతోష్, మామిండ్ల వెంకన్న, లకావత్ రవి,మచ్చ సునీల్ ,గొనె అమరేందర్ తదితరులు పాల్గొన్నారు

# ఆత్మకూరు పంచకూట శివాలయంలో అయ్యప్ప మహా పడిపూజ



ఆత్మకూరు డిసెంబర్ 04, మేజర్ న్యూస్ (సూర్య): స్వామియే శరణం గురువారం ఆత్మకూరు మండల కేంద్రం లోని అయ్యప్ప భక్తుల ప్రకటన ఏమనగా తేదీ 6 డిసెంబర్ 25 శనివారం రోజున ఉదయం 10 గంటలకు ఆత్మకూరు మండల కేంద్రంలో పంచకూట శివాలయం వద్ద ఆత్మకూర్ అయ్యప్ప స్వాములు మరియు అయ్యప్ప భక్తుల సహకారాలతో హరిహర క్షేత్ర అయ్యప్ప దేవాలయ పూజారులు పద్మనాభస్వామి గురుస్వామిచే మహా పడిపూజ కార్యక్రమం జరుగపుతున్నట్లు, దాదాపుగా 2000 మంది భక్తులకు ఏర్పాటు చేయడం జరుగుతున్నది కావున అయ్యప్ప స్వాములు అయ్యప్ప భక్తులు ఇదే అయ్యప్ప స్వాముల ఆహ్వానంగా భావించి సకాలంలో విచ్చేసి పడిపూజ కార్యక్రమం లో పాల్గొని అయ్యప్ప స్వామి కృపకు పాత్రులు కాగలరని కోరుకుంటున్నట్లు ఆత్మకూర్ అయ్యప్ప భక్తులు రేపూరి జయపాల్ రెడ్డి, జిన్నా శ్రీనివాసరెడ్డి, కుక్కల చంద్రమోహన్, మంతుర్తి సంపత్, తోట సురేష్, వడ్డేపల్లి ప్రసాద్, బిట్ల రాకేష్, సాగర్,శ్రీనివాసులు. మాధవ్,. శ్రీశైలం,. శ్యామ్ సుందర్ రెడ్డి. ఓదేలు, గిరిధర్ రెడ్డి, అరుణ్,. రాజు, నరేష్. కర్ణాకర్, సాయి తేజ. శ్యాం, రేవంత్, తిరుపతి,సుమన్ అయ్యప్ప మాల ధరించిన అయ్యప్ప స్వాములు తెలిపినారు.

# అత్యధిక ఓట్లు వేసి గెలుపించగలరు

## - నర్మెట్ట సర్పంచ్ అభ్యర్థి గోపాగోని శ్రీధర్ గౌడ్
## - ప్రజలు నన్ను ఆశీర్వదిస్తే గ్రామాభివృద్ధి నా కర్తవ్యం








జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి డిసెంబర్ 04 మేజర్ న్యూస్): గ్రామాభివృద్ధి నా కర్తవ్యం అని నర్మెట్ట గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా గోపాగోని శ్రీధర్ గౌడ్ అన్నారు. గురువారం నర్మెట్టలో ఆయన మాట్లాడుతూ నర్మెట్ట గ్రామ సర్పంచ్ గా అత్యధిక ఓట్లు వేసి గెలుపించగలరు అని కోరారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానని,అదర్శ గ్రామంగా జిల్లాలో మొదటిగా ఉండేట్లు చూస్తానని అన్నారు. వృద్ధుల కోసం, యువతకోసం, మహిళల కోసం ప్రత్యేక కార్యాచరణ చేస్తానని అన్నారు.

# కత్తెర గుర్తుకు ఓట్లు వేసి గెలిపించండి

## - కొత్తపల్లి సర్పంచ్ అభ్యర్థి కందుల భాగ్యలక్ష్మి నర్సింగరావు

లింగాలఘణపూర్, డిసెంబర్ 4 మేజర్ న్యూస్ (సూర్య) : కత్తెర గుర్తుకు తమ అముల్యమైన



ఓట్లు వేసి గెలిపించాలని లింగాలఘణపూర్ మండలం కొత్తపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి కందుల భాగ్యలక్ష్మి నర్సింగరావు అన్నారు. గురువారం గ్రామంలోని పలు ఆలయాల్లో ప్రత్యేక పుజలు నిర్వహించారు. ప్రచారంలో భాగంగా గ్రామంలో పలువురిని కలిసి ఓట్లు అభ్యర్థించారు. అనంతరం మాట్లాడుతూ గ్రామం లో ఇంకా పరిష్కారం కావాల్సి న సమస్యలు ఎన్నో ఉన్నాయని, వాటిని అధికారులతో ప్రశ్నించి పరిష్కరించే దిశగా గ్రామంలోని పలు సంఘల నాయకులు సహకారం తో ముందుకు సాగుతానని, గ్రామ అభివృద్ధి కోసం చేపట్టబోయే కార్యక్రమలు గ్రామ రహదారులు,శుద్ధి చేసిన తాగునీటి సరఫర,పేద కుటుంబాలకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు ఉండేలా చుడటం, యువతకు ఉపాధి అవకాశాలు. క్రీడా మౌలిక వసతులు, పాఠశాల, అంగన్వాడీల అభివృద్ధి, మహిళల శ్రేయస్సు కోసం ప్రత్యేక చర్యలు తిసుకునేల కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఫుట్ బాల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించండి

## - బిఆర్ఎస్ నెల్లుట్ల సర్పంచ్ అభ్యర్థి నల్ల మల్లయ్య (లాజర్)



లింగాలఘణపురం డిసెంబరు 4 మేజర్ న్యూస్ (సూర్య) : ఫుట్ బాల్ గుర్తుకు తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని లింగాలఘణపూర్ మండలం బిఆర్ఎస్ నెల్లుట్ల సర్పంచ్ అభ్యర్థి నల్ల మల్లయ్య (లాజర్) అన్నారు. గురువారం గ్రామం లోని పలువురిని కలిసి ఓట్లు అడిగారు. ఈసందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో ఇంకా పరిష్కారం కావాల్సిన సమస్యలు ఎన్నో ఉన్నాయని, వాటిని అధికారులతో ప్రశ్నించి పరిష్కరించే దిశగా గ్రామంలోని పలు సంఘల నాయకులు, మహిళా సంఘాల, గ్రామస్తుల సలహాలు సహకారం తో ముందుకు సాగుతామని గ్రామ అభివృద్ధి కోసం చేపట్టబోయే కార్యక్రమాలు, గ్రామ రహదారులు, శుద్ధి చేసిన తాగునీటి సరఫరా, పేద కుటుంబాలకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చుడటం, యువతకు ఉపాధి అవకాశాలు, క్రీడా మౌలిక వసతులు, పాఠశాల, అంగన్వాడీల అభివృద్ధి, మహిళల శ్రే యస్సు కోసం ప్రత్యేక చర్యలు, శాంతి భద్రత కమిటీల ఏర్పాటు ప్రజల సమస్యలకు గళమెత్తే నాయకుడిగా ఓట్లు అభ్యర్థిస్తున్న నల్ల మల్లయ్య (లాజర్) ముందున్నారు.గ్రామ ప్రజల ఆశీస్సులు, యువత సహకారాన్ని అందించి గెలిపించాలని నల్ల మల్లయ్య (లాజర్) కోరారు.

# మాతృత్వం పరిమళించిన వేళ



డోర్నకల్ డిసెంబర్04: మేజర్ న్యూస్ (సూర్య) : మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం గొల్లచెర్ల గ్రామ నామినేషన్ కేంద్రం వద్ద హూన్యతండా గ్రామానికి చెందిన భూక్యా మంజులరాంబాబు నాయక్ 4వవార్డు స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయడానికి మహిళ తన 6 నెలల బాబుతో వచ్చింది. మూడో విడత స్థానిక సర్పంచ్ ఎన్నికలో భాగంగా నామినేషన్ కేంద్రం వద్ద గురువారం వివిధ పార్టీల నుండి సర్పంచ్, వార్డులుగా పోటీ చేసే అభ్యర్థులు మధ్యాహ్నం తర్వాత ఎక్కువగా రావడంతో సమయం ఎక్కువ అయ్యే అవకాశం ఉండడంతో అయినప్పటికీ ఆ తల్లికి తన చిన్నారిని ఎన్నికల నామినేషన్ కేంద్రంకి తీసుకురావాల్సి వచ్చింది.ఎన్నికల నామినేషన్ వేస్తున్న తల్లి.. ఏడుస్తున్న చిన్నారికి తల్లి అయిన ఎస్సై ఉమా అయితే నామినేషన్ కేంద్రం వద్ద ఉన్న డ్యూటీ నిర్వహిస్తున్న ఎస్సై గడ్డం ఉమా ఆమెకు మద్దతుగా నిలిచారు. డోర్నకల్ మండలం గొల్లచర్ల గ్రామంలో నామినేషన్ దాఖలు చేస్తున్న మహిళ బిడ్డను చూసుకుంటున్న మహిళా ఎస్సై పై సోషల్ మీడియాలో ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

# తరిగొప్పుల మండలంలో బిఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయం

## - స్థానిక ఎన్నికల్లో జై కేతనం ఎగర వేస్తున్న బిఆర్ఎస్ పార్టీ
## - అధికారం ఏది ఉన్న పల్లా తోనే అభివృద్ధి
## - జిల్లా నాయకులు శ్రీనివాస్ రెడ్డి



తరిగొప్పుల డిసెంబర్ 4 మేజర్ న్యూస్ సూర్య : తరిగొప్పుల మండలంలో టిఆర్ఎస్ జండా ఎగరడం ఖాయమని జనగామ జిల్లా టిఆర్ఎస్ జిల్లా నాయకులు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. తరిగొప్పుల మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ లోపాలే టిఆర్ఎస్ పార్టీకి దిక్సూచి అని వారు అన్నారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సుమారు రెండు సంవత్సరాలు దాటినా కూడా ఇంతవరకు ఎన్నికల నిర్వహించకపోవడం శోచనీయమని కుటుంబ పాలన తప్ప స్వతగా ఎదిగిన వ్యక్తిని రాజకీయాల్లోకి రానీయకపోవడం దౌర్భాగ్యమని వారు కాంగ్రెస్ పార్టీపై విమర్శలు గుప్పించారు ఏది ఏమైనా జనగామ జిల్లాలోని తరిగొప్పుల మండలంలో రాబోయే సర్పంచ్ ఎన్నికల్లో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి సూచించిన అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలుపొందుతారని జిల్లా నాయకులు ఎడెల్లి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

# గంజాయి సేవిస్తున్న ముగ్గురు అరెస్ట్



భీమదేవరపల్లి, డిసెంబర్ 04(మేజర్ న్యూస్ సూర్య): భీమదేవరపల్లి మండలంలోని కొప్పూరు గ్రామ శివారులో గంజాయి సేవిస్తున్న ముగ్గరిని ముల్కనూర్ పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు. సమాచారం అందుకున్న ఎస్ఐ రాజు సిబ్బందితో అక్కడికి చేరుకుని ముగ్గరిని పట్టుకున్నారు. వారి వద్ద నుంచి 100 గ్రాముల గంజాయి, రూ.5 వేల నగదు, రెండు మొబైల్ ఫోన్లు, ఒక బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు. అరెస్టయిన వారిలో హుజురాబాద్‌కు చెందిన మడ్డ అనిల్, ఎండి తాహిర్, రాచపల్లి సిద్దు అని పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎల్కతుర్తి సీఐ రమేష్ వెల్లడించారు.

# ఎన్నికల ఏకగ్రీవ పత్రాలు అందజేసిన రిటర్నింగ్ అధికారి చంద్రప్రకాష్



నెల్లికుదురు డిసెంబర్ 4 మేజర్ న్యూస్(సూర్య) రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో భాగంగామండలంలోని పార్వతమ్మగూడెం గ్రామంలో సర్పంచ్ అభ్యర్థిగా బరిలోనిలిచిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మాతృమూర్తి ఎదల్ల పూలమ్మ ఏకగ్రీవం కావడంతో గురువారం గ్రామపంచాయతీ ఆవరణంలో ఎన్నికలరిటర్న్ అధికారి చంద్రప్రకాష్ సర్పంచ్ అభ్యర్థి పూలమ్మ, వార్డుసభ్యులు తోట యాకయ్య,మనోజ, రవి,బోను మంజుల, మట్ట సులోచన,మట్టవెంకట్ రెడ్డి,కనుకుంట్ల సరోజన లకు ఏకగ్రీవ పత్రాలను అందజేసారు. ఏకగ్రీవ పత్రాలు అందుకున్న సర్పంచ్ వార్డు మెంబర్లకు గ్రామస్తులు శుభాకాంక్షలుతెలిపారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాదవరెడ్డి, కాంగ్రెస్ మండలపార్టీఅధ్యక్షులుప్రభాకర్ ఉన్నారు.

# నెల్లుట్ల గ్రామ ప్రజలు ఆశీర్వదించండి

## - బ్యాట్ గుర్తుకు ఓటేసి గెలిపించండి
## - మీ ముందుకు స్వతంత్ర అభ్యర్థిగా వస్తున్న ఆశీర్వదించండి నల్ల విజయ్ కుమార్



లింగాలఘనపూర్ డిసెంబర్ 4 మేజర్ న్యూస్ (సూర్య) : నన్ను సర్పంచ్‌గా గెలిపిస్తే ఎవరి ఇండ్లు, ఎవరి భూములు కబ్జా చెయ్యనివ్వను నన్ను సర్పంచ్‌గా గెలిపిస్తే గ్రామ ప్రజలతో మరియు నాకన్నా పెద్దవారితో గౌరవంగా వ్యవహరిస్తాను.నన్ను సర్పంచ్‌గా గెలిపిస్తే పంచాయితీ ద్వారా జరిగే ప్రతి పనికి, వచ్చిన ప్రతి రూపాయికి ప్రజలందరికీ లెక్క చెపుతాను.గ్రామాభివృద్ధి కోసం నా హామీలు,శాంతి– సౌహార్దం నిలబడేలా ప్రతీ సమస్యను న్యాయంగా పరిష్కరిస్తాను.నన్ను సర్పంచ్‌గా గెలిపిస్తే పేదవారి సమస్యలకు మొదటి ప్రాధాన్యత ఇస్తాను.నన్ను సర్పంచ్‌గా గెలిపిస్తే రోడ్లు, డ్రైనేజ్, వీధి దీపాలు ు శాశ్వత పరిష్కారం చేస్తాను.నన్ను సర్పంచ్‌గా గెలిపిస్తే ప్రభుత్వ పథకాలు ఒక్కింటికీ మిస్ కాకుండా అందరికీ చేరేలా చూస్తాను.నన్ను సర్పంచ్‌గా గెలిపిస్తే ఎలాంటి అక్రమాలు, బెదిరింపులు గ్రామంలో జరగనివ్వను.నన్ను సర్పంచ్‌గా గెలిపిస్తే యువతకు అవకాశాలు, మహిళలకు సపోర్ట్, రైతులకు సాయం తీసుకువస్తాను అభివృద్ధి దిశగా కలిసి ముందుకు గ్రామాభివృద్ధి కోసం ముందుకు సాగుతాము.ప్రజల మంచికే పని చేసే నేతలతో కలిసి గ్రామ సేవ చేయడం ు అదే నా లక్ష్యం.

# ముల్కనూర్ సర్పంచ్ రేసులో జాలి ప్రమోద్ రెడ్డి

## - అభివృద్ధి ఎజెండాతో ప్రచారానికి ఊపు

భీమదేవరపల్లి, డిసెంబర్ 04 (మేజర్ న్యూస్ సూర్య): ముల్కనూరు గ్రామ సర్పంచ్ పదవికి జాలి ప్రమోద్ రెడ్డి బరిలో దిగడంతో స్థానిక రాజకీయాలు కాసింత కదిలిపోయాయి. గ్రామ సమస్యల పరిష్కారమే తన లక్ష్యమని ప్రకటించిన ఆయన ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం ప్రారంభించడంతో గ్రామంలో చర్చలు జోరందుకున్నాయి. గ్రామంలో ఏళ్లుగా కొనసాగుతున్న తాగునీటి సమస్యలు, రహదారి పనులు, డ్రైనేజీ ఇబ్బందులు, నరహరి తండాకు రహదారి నిర్మాణం, ప్రభుత్వ పథకాల అమలు వంటి అంశాలను ప్రధాన అజెండాగా తీసుకుని పనిచేస్తానని ప్రమోద్ రెడ్డి హామీ ఇస్తున్నారు. గ్రామ అభివృద్ధి పారదర్శక పాలనతోనే





సాధ్యమని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి వెంటనే పరిష్కారానికి కృషి చేస్తానని స్పష్టం చేస్తున్నారు. యువత, మహిళల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి పెట్టి ముల్కనూర్ ను ఆదర్శ గ్రామంగా మార్చడం తన లక్ష్యమని ప్రచారంలో తెలియజేస్తున్నారు. మరోవైపు గ్రామంలో ఉన్న వర్గాలు, స్థానిక నేతలు ఎవరి వైపు మొగ్గు చూపుతారన్న దానిపై ఆసక్తి నెలకొంది. ఎవరి నోట విన్నా ప్రమోద్ రెడ్డి గెలుపు మాటే వినిపిస్తోందని, ఆయన రంగ ప్రవేశం సర్పంచ్ ఎన్నికలకు కొత్త ఊపు తెచ్చిందని గ్రామస్తులు చెబుతున్నారు.

# కొత్తగూడ గ్రామపంచాయతీ సర్పంచిగా నామినేషన్ వేసిన బిజెపి అభ్యర్థి గుగులోత్ వినోద స్వామి నాయక్

## - బలోపేతం చేసేందుకు వచ్చిన మాజీ ఎంపీ అజ్మీర సీతారాం నాయక్



కొత్తగూడ డిసెంబర్ 04 (మేజర్ న్యూస్ (సూర్య) కొత్తగూడ మండల కేంద్రం నుండి గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా భారతీయ జనతా పార్టీ బలపరిచిన గుగులోత్ వినోద స్వామి నాయక్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ అజ్మీర సీతారాం నాయక్ మద్దతు తెలుపుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం ముందుకుదూసుకెళ్తుందని,అన్నీ వర్గాల ప్రజలకు మంచి జరుగుతుందని, వినోద స్వామి నాయక్ అధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ నామినేషన్‌లో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# దత్త భక్తుల ఆధ్వర్యంలో అన్నదానం



కేసముద్రం,డిసెంబర్ 4, మేజర్ న్యూస్ (సూర్య): శ్రీ దత్తాత్రేయ జయంతి సందర్భంగా కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో శ్రీ దత్త హ్యూమన్ సర్వీసెస్ వాలంటీర్లు,దత్త భక్తులు ఆధ్వర్యంలో గురువారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేసముద్రం మున్సిపాలిటీ కమిషనర్ టి.శ్రీనివాస రావు ముఖ్య అతిథిగా హాజరై దత్తాత్రేయ చూపిన మార్గంలో నడవాలని, అందరూ ఆధ్యాత్మికంగా ఎదిగి ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కటకం చంద్రశేఖర్, డాక్టర్ యు. ఏకాంతం, మదూరి లింగమూర్తి, లేగల విజయ భాస్కర్ రెడ్డి,వెలిశాల దయానంద్ , బొల్లోజు వీరన్న, గుగులోతు విజయ్, బోడ రాజ్ కుమార్, సోమేశ్వర్, రావుల విశ్వేశ్వర్, శీలం శ్రీనివాస్, కన్న వేణు, ఆకాష్, ఆనంద్ దత్తు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ అభ్యర్థులతో సమీక్ష సమావేశం

## - ఎన్నికల నియమావళిని పాటించాలి : ఎంపీడీవో





భీమదేవరపల్లి, డిసెంబర్ 04 (మేజర్ న్యూస్ సూర్య): గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో భీమదేవరపల్లి మండలంలోని సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్న అభ్యర్థులతో గురువారం అధికారులు సమీక్ష సమావేశం నిర్వహించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ఈ సమావేశానికి ఎంపీడీవో వీరేశం అధ్యక్షత వహించారు. అభ్యర్థులకు ఎన్నికల నిబంధనలు, విధి విధానాలపై సమగ్రంగా సూచనలు చేస్తూ వారికి కేటాయించిన గుర్తులను ఎంపీడీవో వివరించారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేయరాదని, శాంతి భద్రతలు పాటించాలని హెచ్చరించారు. మండలంలోని 25 గ్రామ పంచాయతీలలో గాంధీనగర్, వీర్లగడ్డ తండా సర్పంచ్ పదవులు ఏకగ్రీవం కాగా, మిగతా 23 గ్రామాల్లో మొత్తం 87 మంది సర్పంచ్ అభ్యర్థులు బరిలో ఉన్నట్లు అధికారులు తెలిపారు. అదే విధంగా 232 వార్డు స్థానాలలో 66 వార్డులు ఏకగ్రీవంగా ఖరారయ్యాయి. మిగతా 166 వార్డు స్థానాలకు 425 మంది పోటీ చేస్తున్నట్లు ఎంపీడీవో వీరేశం వెల్లడించారు. ఎన్నికల నిర్వహణలో పారదర్శకతకు ప్రాముఖ్యతనిస్తూ, నియమావళిని ఖచ్చితంగా పాటించాలని అభ్యర్థులను అధికారులు కోరారు.

# కాంగ్రెస్ పార్టీ నుంచి ఇద్దరు సస్పెండ్




లింగాలఘణపురం డిసెంబర్ 4 మేజర్ న్యూస్ (సూర్య) : సర్పంచ్ ఎన్నికల వేళా కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేక కార్యక్రమలకు పాల్పడుతున్న ఇద్దరు నాయకులకు పార్టీ నుండి సస్పెండ్ చేస్తునట్లు మండల పార్టీ అధ్యక్షుడు కొల్లూరి శివ కుమార్ తెలిపారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో గురువారం పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సర్పంచ్ ఎన్నికల సమయంలో పార్టీ వ్యతిరేక కార్యక్రమలకు పాల్పడుతున్న నాయకులు వనపర్తి గ్రామానికీ చెందినా పోకల చండి రాణి, పోకల కుమార స్వామి నీ శాసనసభ్యులు కడియం శ్రీహరి ఆదేశాల మేరకు పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు పత్రిక సమావేశంలో ప్రకటించారు. పార్టీ కోసం పని చేసే నాయకులకు, కార్యకర్తలకు పార్టీలో సముచిత స్థానం కల్పించడం జరగుతుందని అన్నారు. కానీ కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేక పనులు చేస్తే ఎంతటి వారైనా ఉపేక్షించబోమని ఆయన అన్నారు.

# కొత్తగూడ మండలంలో 144 సెక్షన్ అమలు

## - గ్రామపంచాయతీ ఎన్నికల మూడో విడత నామినేషన్ల వేళ 144వ సెక్షన్ అమలు



కొత్తగూడ డిసెంబర్ 04 (మేజర్ న్యూస్ (సూర్య) కొత్తగూడ మండల కేంద్రంలో బుధవారం నుండి మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ స్వీకరణ ప్రారంభ మైంది.ఈ సందర్భంగా ఎలాంటి అలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలుగా కొత్తగూడ పోలీసులు 144 సెక్షన్ అమల్లోకి ఉందని ఎస్ఐ రాజ్ కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా ఎక్కువ మంది గుమ్మి కూడిన, రోడ్లపై ముగ్గురు కంటే ఎక్కువగా ఉన్న .పోలీసుల అనుమతి లేకుండా సభలు సమావేశాలు నిర్వహించిన 144 సెక్షన్ కింద కేసు నమోదుచేసిచట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఏ పార్టీ అయినా ప్రశాంతంగా తమ అభ్యర్థులను బలపరుస్తూ నామినేషన్ వేసుకోవాలని ఎలాంటి అవాంఛనీయ ఘటనకు పాల్పడ్డ కఠిన చర్యలు ఉంటాయని అన్నారు.

# 108 అంబులెన్స్‌లో విధులు నిర్వహిస్తున్న గోవర్ధన్‌కు ఉత్తమ పురస్కారం



కొత్తగూడ డిసెంబర్ 04 (మేజర్ న్యూస్ (సూర్య) : మండలంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో 108 అంబులెన్స్ లో విధులు నిర్వహిస్తున్న గోవర్ధన్ కు ఉత్తమ పురస్కారం అందుకున్నారు. మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లా లకు చెందిన 108 ఫైర్‌టెండర్ మంగళవారం రాష్ట్ర ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫైర్ ఆధ్వర్యంలో గ్రీన్‌పార్క్ సర్వీస్ గ్రూప్ ద్వారా నిర్వహించారు. శిక్షణ అనంతరం నిర్వహించిన పరీక్షల్లో ఉత్తీర్ణులైన ప్రథమ పైలెట్ గానిలిచిన గోవర్ధన్ కు ప్రోగ్రాం మేనేజర్ శివకుమార్, ట్రైనర్ పరమేశ్వరి,ఈఏంఈ మహేశ్‌లు ఉత్తమ పురస్కారాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లా డుతూ.ఆపదలో ఉన్నామంటూ ఫోన్ వచ్చిన అనతికాలంలోనే తమ ప్రాణాలకు లెక్క చేయకుండా ప్రతి ఒక్కరినీ సకాలంలో దవాఖానకు చేర్చి వైద్య సేవలు అందించడమే కాకుండా వారి ప్రాణాలు కాపాడుతు న్నారన్నారు.108 అంబులెన్స్ లో అందరికీ అంటుబాటులో ఉంటూ సేవలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

# బాలికల్లో మాసిక శుద్ధి అవగాహన కార్యక్రమం

## - బాలికలకు ఉచిత సానిటరీ ప్యాడ్ల పంపిణీ
## - ముఖ్య అతిథిగా సీడీపీఓ శ్రీమతి శిరీష





ములుగు డిసెంబర్ 4 మేజర్ న్యూస్ సూర్య: జననిఫౌండేషన్ ములుగు వారి ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల(ఏ హెచ్ ఎస్, కేజీబీవీ)లో బాలికల కోసం మాసిక శుద్ధి మెన్స్ట్రుయల్ హై జీన్ అవగాహన కార్యక్రమం, మరియు శానిటరీ ప్యాడ్ల పంపిణీ కార్యక్రమం గురువారం నిర్వహించ బడింది. ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యం బాలికల్లో మాసిక ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడం, మరియు సామాజిక అపోహలను నివారించడం.ఖఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సీడీపిఓ శ్రీమతి శిరీష బాలికలకు మాసిక శుద్ధి యొక్క ప్రాముఖ్యత, ఆరోగ్యకరమైన అలవాట్లు, మరియు విద్యను కొనసాగించడం పై విలువైన సందేశాన్ని అందించారు. మాసికధర్మాన్ని అశుభంగా భావించే తప్పుడు నమ్మకాల్ని తొలగించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జనని ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ రాజా మాసిక కాలంలో వాడే శానిటరీ ప్యాడ్ల సరైన విధానం, పరిశుభ్రత, సురక్షిత పారవేత, మరియు ప్రతి బాలికకు వీటి అందుబాటును పెంపొందించే అవసరం గురించి వివరించారు. అవగాహనతోనే ఆరోగ్యవ ంత ̆మైన సమాజానికి పునాది వుంటుందని తెలి పారు. ఈ కార్యక్రమంలో భాగంగా బాలికలకు ఉచిత శానిటరీ ప్యాడ్లు పంపిణీ చేసారు.

# బచ్చన్నపేట గ్రామాన్ని అభివృద్ధి చేయడమే తన లక్ష్యం

## - పైసా రాజశేఖర్ బచ్చన్నపేట సర్పంచి అభ్యర్థి
## - అభివృద్ధి ఎజెండాతో ప్రచారానికి ఊపు



బచ్చన్నపేట డిసెంబర్ 04 (మేజర్ న్యూస్ సూర్య): బచ్చన్నపేట గ్రామ సర్పంచ్ పదవికి పైసా రాజశేఖర్ బరిలో దిగడంతో స్థానిక రాజకీయాలు కాసింత కదిలిపోయాయి. గ్రామ సమస్యల పరిష్కారమే తన లక్ష్యమని ప్రకటించిన ఆయన ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం ప్రారంభించడంతో గ్రామంలో చర్చలు జోరందుకున్నాయి. గ్రామంలో ఏళ్లుగా కొనసాగుతున్న అండర్ డ్రైనేజీ సమస్యలు, రహదారి పనులు, డ్రైనేజీ ఇబ్బందులు, ఎద్దుగూడెం బీట్ రోడ్డు ప్రభుత్వ పథకాల అమలు వంటి అంశాలను ప్రధాన అజెండాగా తీసుకుని పనిచేస్తానని పైసా రాజశేఖర్ హామీ ఇస్తున్నారు. గ్రామ అభివృద్ధి పారదర్శక పాలనతోనే సాధ్యమని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి వెంటనే పరిష్కారానికి కృషి చేస్తానని స్పష్టం చేస్తున్నారు. యువత, మహిళల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి పెట్టి బచ్చన్నపేట ను ఆదర్శ గ్రామంగా మార్చడం తన లక్ష్యమని ప్రచారంలో తెలియజేస్తున్నారు. మరోవైపు గ్రామంలో ఉన్న వర్గాలు, స్థానిక నేతలు ఎవరి వైపు మొగ్గు చూపుతారన్న దానిపై ఆసక్తి నెలకొంది. ఎవరి నోట విన్నా పైసా రాజశేఖర్ గెలుపు మాటే వినిపిస్తోందని, ఆయన రంగ ప్రవేశం సర్పంచ్ ఎన్నికలకు కొత్త ఊపు తెచ్చిందని గ్రామస్తులు చెబుతున్నారు. మరియు యువకుల కు అవకాశం కల్పిస్తే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు.

# క్రిస్మస్ వేడుకలతో కళకళలాడిన జనగామ పట్టణం






జనగామ టౌన్ డిసెంబర్ 4మేజర్ న్యూస్ సూర్య : జనగామ పట్టణంలో వివిధ చేర్చ్ స్ కి చెందిన చర్చిల సంఘ సభ్యులు,ఒక్కటిగా చేరి ప్రెస్టన్ గ్రౌండ్స్‌లో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించాయి. స్థానిక చర్చిల సమూహ నాయకత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జనగామ పట్టణం నలుమూలల నుండి సుమారు 2000 మంది విశ్వాసులు హాజరయ్యారు.ఈ సందర్భంగా పాస్టర్ పాల్ ఎమ్మాన్యుయేల్ దేవుని వాక్యాన్ని అందిస్తూ ఆశ, ప్రేమ ఆశీర్వాదాల సందేశాన్ని ప్రజలకు అందించారు. పిల్లలు ఆకట్టుకునే నృత్యాలు, హృదయానికి హత్తుకునే గీతాలు ఆలపించడం ద్వారా కార్యక్రమానికి మరింత శోభను చేకూర్చారు. ఈ కళారూపాలు అక్కడున్న ప్రతి ఒక్కరినీ ఉత్సాహంతో నింపాయి.ఈ వేడుక జనగామ క్రైస్తవ సమాజంలో ఐక్యత, విశ్వాసం, మరియు సోదరభావాన్ని ప్రతిబింబిస్తూ ప్రేమ, ఆనందం, ఏకత్వంతో కూడిన ఒక చిరస్మరణీయ కార్యక్రమంగా నిలిచింది.కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# అసెస్మెంట్‌ల కొలతలు పక్కాగా నమోదు చేయాలి

## - బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్
## - హంటర్ రోడ్ ప్రాంతంలో నమోదిత అసెస్మెంట్ కొలతల పరిశీలన





హనుమకొండ టౌన్, డిసెంబర్ 4 ,మేజర్ న్యూస్ సూర్య, అసెస్మెంట్ ల కొలతలు పక్కాగా నమోదు చేయాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. గురువారం హంటర్ రోడ్ ప్రాంతంలో శ్యాయంపేట జంక్షన్ విల్లాస్ రోడ్ భద్రకాళి బండ్ వైపు వెళ్ళు ప్రాంతాల్లో నమోదు చేసిన అసెస్మెంట్ ల కొలతలను కమిషనర్ క్షేత్ర స్థాయి లో పరిశీలించి సమర్ధవంతం గా చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా బల్దియా రెవెన్యూ అధికారులు నమోదు చేసిన కొలతలను కమిషనర్ పునః పరిశీలించి నిర్ధారణ చేసి నమోదు తీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేసి మాట్లాడుతూ నూతన నిర్మిత భవనలకు పర్మిషన్ డాక్యుమెంట్ ను పరిశీలించి అందుకు అనుగుణం గా కొలతలు నమోదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ రవీందర్ ,ఆర్ ఐ రజనీ, వార్డు ఆఫీసర్ శిరీష ,బిల్ కలెక్టర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు

# ఉంగరం గుర్తుకు ఓట్లు వేసి గెలిపించండి

## - బిఆర్ఎస్ వడిచెర్ల సర్పంచ్ అభ్యర్థి చెరుకు కార్తీక్



లింగాలఘణపురం, డిసెంబర్ 4 మేజర్ న్యూస్ (సూర్య) : ఉంగరం గుర్తుకు తమ అముల్యమైన ఓట్లు వేసి గెలిపించాలని లింగాలఘణపురం మండలం వడిచెర్ల గ్రామ బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి చెరుకు కార్తీక్ అన్నారు.గురువారం ప్రచారంలో భాగంగా గ్రామంలో పలువురిని కలిసి ఓట్లు అభ్యర్థించారు. అనంతరం మాట్లాడుతూ గ్రామం లో ఇంకా పరిష్కారం కావాల్సి న సమస్యలు ఎన్నో ఉన్నాయని, వాటిని అధికారులతో ప్రశ్నించి పరిష్కరించే దిశగా గ్రామంలోని పలు సంఘల నాయకులు సహకారం తో ముందుకు సాగుతా నని, గ్రామ అభివృద్ధి కోసం చేపట్టబోయే కార్యక్రమాలు. గ్రామ రహదారులు, పేద కుటుంబాలకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చుడటం,యువతకు ఉపాధి అవకాశాలు. క్రీడా మౌలిక వసతులు, పాఠశాల, అంగన్వాడీల లభి వృద్ధి. మహిళల శ్రేయస్సు కోసం ప్రత్యేక చర్యలు తిసుకునేల కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కార్యకర్తలు, ముఖ్య నాయకులు గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.